సంపుటి 45 సంచిక 124 జనవరి 2020

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం

విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం |

లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం

వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం ||

# విషయ సూచిక

**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి**.........................................................................................2

సెక్రటరీ రిపోర్ట్ – **వాణి మోటమఱ్ఱి** .........................................................................................3

## శీర్షికలు

శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు.........................................................................................7

వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యత .........................................................................................9

మాధుర్యత - విజయ చావలి.........................................................................................10

నూతన వత్సర నిర్ణయం 2020 - ఉషా శ్రీదేవి.........................................................................................12

చిత్తగించవలెను - పెయ్యేటి రంగారావు.........................................................................................13

ఊ.....ఉక్కు.....ఉంగా..... పెయ్యేటి శ్రీదేవి .........................................................................................16

వధువు కావలెను - రాచకొండ మల్లికార్జునరావు.........................................................................................24

సంగీతనాదామృతం - పద్మ మల్లెల .........................................................................................41

గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో- విజయ గొల్లపూడి.........................................................................................46

స్వామి వివేకానంద.........................................................................................48

పాట నేర్చుకుందామా, పాడుకుందామా.........................................................................................50

బాలవాహిని.........................................................................................54

మా కళ్ళతో చూడు - ఆలూరి పార్థసారథి.........................................................................................56

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

క్రొత్త నూతన సంవత్సరం 2020 లోకి అడుగిడుతూ, జనవరి వాహిని మాసపత్రిక శుభాకాంక్షలతో మీకు అందిస్తున్నాము. క్రొత్త సంవత్సరంలో ఎన్నో లక్ష్యాలు, ఆశయాలతో మన తెలుగు తేజాలు అనుకున్నవి సాధించాలని మనస్ఫూర్తిగా అకాంక్షిస్తున్నాము.ధనుర్మాసంలో తెలుగునాట బాలికలు గొబ్బిళ్ళు పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడటం, రంగవల్లులు, హరిదాసులు, గంగిరెద్దులు కొత్త అల్లుళ్ళతో సందడిగా ఉంటుంది. భోగిమంటలతో, బొమ్మల కొలువులతో తెలుగిండ్లు కళకళలాడుతాయి.

నూతనసంవత్సరంలో కార్యాలయాలలో, వ్యక్తిగత జీవితంలో డైరీలు ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. జరిగిన విషయాలు, కార్యాచరణలో పెట్టబోయే ప్రణాళికలకు ప్రతిరూపం ఈ డైరీ. చక్కని స్వంత దస్తూరితో డైరీలో విషయాలు పొందుపరిచినప్పుడు అది భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించటానికి బాటను వేస్తుంది. జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుంది. పెన్ను పుస్తకం పట్టినపుడు, చేతినుంచి మెదడుకు సంకేతాలు వెళ్ళి మెదడులో అంతర్లీనంగా చేరుకుంటాయి. ఒక మంచి పుస్తక పఠనం వల్ల ప్రతివ్యక్తిలోని శక్తులు జాగృతం అవుతాయి అనడంలో సందేహం లేదు. భాష, భావం, పదజాలం పెంపొందించటంలో సహాయపడుతుంది ఈ పుస్తక పఠనం. ఇంకా చిన్నతనంలో పిల్లలకు కాపీ రాత పెద్దలు అలవరచేవారు. చక్కని ముత్యాలలాంటి దస్తూరి స్వంతమవ్వాలంటే కాపీలు చిన్నారుల చేత దిద్దించాలి. నిలకడగా లైన్లలో అక్షరాలను అమర్చి రాసినపుడు ప్రాధమిక దశలో ఏర్పడిన అలవాటు, మున్ముందు భవిష్యత్తులో చక్కని చేతి రాతకు పునాది అవుతుంది. కొన్ని విషయాలు మనకు తెలిసినా గాని, టెక్నాలజీ పరంపరలో పలక, బలపం మరుగున పడిపోకుండా స్వదస్తూరితో పలక పై, పేపర్ పై రాయడం చిన్నారులు విధిగా అలవరుచుకోవాలి.

గత పన్నెండు నెలలుగా సంగీతనాదామృతాన్ని మనకు అందిస్తూ విలువైన విషయాలు, అపురూపమైన కీర్తనలు, రాగాల గురించి వివరణ సులభరీతిలో తెలియచేస్తున్న డా. పద్మ మల్లెల గారికి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు. వాహిని మాసపత్రికకు కథలు, కవితలు, వ్యాసాలు అందిస్తున్న రచయిత/త్రులకు మరియు ప్రకటనదారులకు కృతజ్ఞతలు.

మన తెలుగువారందరికీ ముఖ్యమైన పండగ సంక్రాంతి శుభాకాంక్షలు.

తెలుగువారమైన మనమంతా ఎక్కడ ఉన్నా ఆనందంగా, సంతోషంగా ఉండాలి అని కోరుకుంటూ, మీ శ్రేయోభిలాషి

విజయ గొల్లపూడి

0438293687


vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమఱ్ఱి
0418 184 111


ట్రెసరర్:మూర్తి ఒలేటి
0402 137 475



కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్ను 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : సారధి మోటమఱ్ఱి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ పెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు పెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

తెలుగు మిత్రులు, శ్రేయోభిలషులందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు.

Hope you all had a great holiday season and spent relaxing time with family and friends. STA Executive Committee Wishes you all a Happy, Healthy and Prosperous New Year, 2020. We are hoping to celebrate more exciting events in 2020 with you all.
Congratulations to Girraween Public School parents who worked relentlessly in 2019 with their school management to introduce Telugu Language as a main stream subject in 2020. It is due to their efforts, Telugu is being introduced in Girraween Public School. This is a proud moment. Hope to see this success replicated and Telugu will be taught in more Public schools around NSW and in other states as a main stream language.

As you are all aware, STA Telugu Badi runs Weekend (Sunday) Telugu Schools at 5 locations from 10am to 12pm with the help of Volunteer Teachers and Parents. Over 150 students attend these weekend schools which started its humble grounds 26 years ago. Let us give a big applause to our Volunteer Teachers, Parent Volunteers and the Telugu Community at large who is working hard to keep the Language and Culture going strong for younger generations.

On 1st December 2019, Telugu Badi celebrated their Anniversary in South Strathfield Public School, Sydney. Mrs. Lucia Johns, President of NSWFCLS (NSW Federation of Community Language Schools) attended the Event as Chief Guest. She has launched the new Logo, Telugu Badi Website and Student Management System. Complete details of the event including Skits, Dances, Riddles, Poems Recitation by the Children & Teachers Skit will be provided by Telugu Badi team in the next edition. Nominated Guests presented Certificates to all Students and Teachers.

Special appreciation and mention to our Lunch sponsors Dosa Hut Indian Restaurant, Sweet Utsav and Paradise Biryani.

On 7th December 2019, STA's Seniors team organized an event at North Rocks Senior Citizens Centre with expert presentations by Lawyer Philip Briffa covering "Wills, Power of Attorney & Estate planning" & Mr. Lucky Bardis covering "Retirement planning/retirement ready". Both presenters did excellent job with their presentations covering various scenarios. The attendees actively participated in the Q & A session. The event was concluded with a sumptuous dinner provided by member Volunteers. We are grateful to these wonderful volunteers without who we cannot run events successfully.

Upcoming Events:

- 10.30am to 2.30pm, Sunday, 22 Mar 2020 – Women's Day and Holi Celebrations – coordinated by STA Vanitha Mandali.
- Sunday, 17 May 2020 – STA Ugadi Celebrations - details will be provided soon.

Before I close, please be Safe and Take care of yourselves and the community around you during this Bushfire season.

Best Regards,
Vani Saradhi Motamarri
Secretary, Sydney Telugu Association

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**


మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రీమద్భగవద్గీత

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



**అధ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)**

**7.**

అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ |

నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే || 7 ||

ద్విజోత్తమ = ఓ బ్రాహ్మణోత్తమా!

అస్మాకమ్ తు = మన పక్షము వారైతే

యే = ఎవరు

విశిష్టాః = ప్రముఖులై వున్నారో

తాన్ = వారిని

నిబోధ = తెలిసికొనుడు

తే = మీ యొక్క

సంజ్ఞార్థమ్ = ఎఱుక కొరకు

యే = ఎవరైతే

మమ = నా యొక్క

సైన్యస్య = సేనకు

నాయకాః = నాయకులై వున్నారో

తామ్ = వారిని గూర్చి

బ్రవీమి = తెలిపెదను.

ఓ బ్రాహ్మణోత్తమా! మన పక్షమున నున్న ప్రధాన యోధులను గూడ గమనింపుడు. మీకు తెలియుటకై మన సేనానాయకులను గూర్చి కూడ తెలుపుచున్నాను.

ఒక విధంగా దుర్యోధనుడు పాండవుల, తన యొక్క బలాబలాలను బేరీజు వేసుకుంటున్నాడు. యుద్ధానికి ముందు అది అవసరమే కదా!

8,9.

భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః |

అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిస్తథైవ చ || 8 ||

అన్యే చ బహవః శూరా మదర్థే త్యక్తజీవితాః |

నానాశస్త్రప్రహరణాః సర్వే యుద్ధవిశారదాః || 9 ||

భవాన్, చ = మీరును,

భీష్మః, చ = భీష్ముడును

కర్ణః, చ = కర్ణుడును

సమితింజయః = సంగ్రామ విజయుండగు

కృపః, చ = కృపాచార్యుడును

తథా, ఏవ = మరియు, అట్లే

అశ్వత్థామా = అశ్వత్థామయు

వికర్ణః, చ = వికర్ణుడును

సౌమదత్తిః = సోమదత్తుని కుమారుడగు భూరిశ్రవుడును || 8 ||

అన్యే, చ = ఇతరులును

మదర్థే = నా కొరకు

త్యక్తజీవితాః = జీవితములను విడిచిపెట్టిన వారును

బహవః = అనేకులు

నానాశస్త్రప్రహరణాః = వివిధములగు శస్త్రాస్త్రములను కలిగి యున్న వారును

(భిండివాలతోమరముసలముద్గరాది ప్రహరణసాధనములను కలిగియున్నారు.)

సర్వే = అందరును

యుద్ధవిశారదాః = యుద్ధకుశలురు (ఉన్నారు) ||9 ||

మీరును, భీష్ముడు, కర్ణుడు, సంగ్రామవిజయుడగు కృపాచార్యుడు, అశ్వత్థామ, వికర్ణుడు, సోమదత్తుని కుమారుడైన భూరిశ్రవుడును, (8)
ఇంకను పెక్కుమంది శూరులును, వీరులును మన సైన్యమునందు కలరు. వీరందరు యుద్ధవిశారదులు. నానావిధములైన శస్త్రాస్త్రములను ధరించియున్న వారు, నా కొరకు తమ ప్రాణములను త్యజించుటకు సిద్ధపడియున్నవారు.

**ఇక్కడొక విచిత్రాన్ని గమనించండి. దుర్యోధనుడు త్యక్తజీవితాః అన్నాడు. అంటే అనుకోకుండానే అతడి నోటినుండి జరగబోయేది వచ్చేసింది. త్యక్తజీవితాః అంటే జీవితాలను విడిచిపెట్టిన వారు అని అర్థం. అంటే వారు ప్రాణాలను విడిచిపెట్టేసారు అని పలికాడు. ఇది అతడికి దుశ్శకునం.**

❖❖❖❖❖



తెలుగువారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ గురుభ్యో నమః          శ్రీ మహాగణపతయే నమః          శ్రీ మాత్రే నమః



# బ్రహ్మశ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ గారి ప్రవచన మహాయజ్ఞము

## సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారి సౌజన్యంతో

**Date: 4th March - 10th March 2020**
**Venue: Strathfield South Public School**
**457 Liverpool Road, Strathfield South, Sydney, NSW 2135**

## సమన్వయ సరస్వతి, బ్రహ్మశ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ గారు

సనాతన ధర్మంలో గురువులు, మహాపురుషులు మరియు శ్రీదత్తాత్రేయ, శ్రీవేంకటేశ్వర, శ్రీఆంజనేయ దేవతా వైభవములతో పాటు శ్రీ కాశీ మాహాత్మ్యము, శ్రీ కాలభైరవ తత్వము వంటి అంశములపై ప్రవచనములు అందించబోతున్నారు

ఈ కార్యక్రమాలకు సకుటుంబ సమేతంగా విచ్చేసి భగవత్కృపకు పాత్రులుకమ్మని కోరుకుంటున్నాము

## CONTRIBUTIONS

**All Days** $116 per family OR $58 per head          **Single Day** $10 per head

**Aditional Sponsorships**

- Fruit Platter for distribution by Sri Guruji after Aaarathi at the end of Pravachanam
- Tea, coffee and cutlery at the venue during the program

Please contact Dr Sundaram Rachakonda-Program convener for additional sponsorships

**Payment Modes**

Bank Transfer: BSB 012 083; A/C 416850535. Bank: ANZ. A/c name: R GOPIKRISHNA
Description: "SS20<your *family name*>" and email receipt to Treasurer

Cheque : Drawn in favour of Gopikrishna Raghavulu
Post to PO BOX 2076, Homebush West, NSW 2140

## THE TEAM

| | |
|---|---|
| **Convener** | Dr Sundaram Rachakonda, 0413019240, rlksumeru@gmail.com |
| **Treasurer** | Sri Gopikrishna Raghavulu, 0411208767, gopikala@hotmail.com |
| **Secretary** | Sri Rajagopal Maddali, 0421808858, rajagopal.m@gmail.com |
| **Venue Volunteer Coordinator** | Sri Sai Gollapudi, 0409907934, gollapudisai@gmail.com |
| **Catering & Food** | Smt Vanaja Khandavalli, 0438088287,vanaja.khandavalli@gmail.com |
| **Contributions** | Smt Laxmi Rachakonda, 0412135099, laxmi_rachakonda@yahoo.com.au |

**Other Sites**

Perth (13-19th Feb 2020) - Sri Murthy Eranki: 0409 377 480
Adelaide (20-25th Feb 2020) - Sri Uday Bhaskar Nidumolu: 0417 755 871
Melbourne (26th Feb -2nd March2020) - Smt Ramani Bommakanti:0435 551 435
Canberra (3rd March 2020) – Smt Sri Sudha Vemuri:0420 979 775
Brisbane (15th -22nd March 2020) - Dr Prasad Challa:0427 634 927

**PLEASE NOTE**

During the program, small children are not allowed inside the hall and parents are not allowed to leave children to play outside the auditorium in view of their safety.
No childcare facilities available at the venue. We regret the inconvenience
Parking: off-street at the venue

Please help us making this event plastic free

# వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యత



జనవరి ఆరవతేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ వ్యాసం మీకందిస్తున్నాము.

ముక్కోటి దేవతలు వైకుంఠమునకు చేరుకొనే శుభపర్వ దినం వైకుంఠ ఏకాదశి. దీనినే 'ముక్కోటిఏకాదశి' పేరుతో వైష్ణవాలయాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి నాడు అన్ని వైష్ణవాలయాల్లో ఉత్తరంవైపు ఉండే వైకుంఠ ద్వారాన్ని తెరుస్తారు. ఈ ద్వారం గుండా శ్రీ మహావిష్ణువును దర్శించుకోవడం శుభప్రదం. శ్రీ మహావిష్ణువుతో పాటు ముక్కోటి దేవతలు ఈ రోజున భువికి దిగివస్తారని శాస్త్రాలు చెపుతున్నాయి.

దక్షిణాయానంలో దివంగతులైన పుణ్యాత్ములు ఈ రోజున వైకుంఠ ద్వారం నుంచి స్వర్గానికి చేరుకుంటారు. ఈ రోజు ఏకాదశి వ్రతం చేసి, విష్ణువుని పూజించి, ఉపవాసం, జాగరణ పాటించడం వల్ల పుణ్యఫలితాలు లభిస్తాయి. ఏకాదశి ఉపవాస తిథి విష్ణు స్వరూపమైనది. ఈ వైకుంఠ ఏకాదశీనే 'పుత్రదా ఏకాదశి' అని అంటారు. ఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. దశమి రాత్రి కూడా భుజించకూడదు.

ద్వాదశినాడు ద్వాదశి ఘడియలు వెళ్ళకముందే భోజనం చేయాలి. దేవతలకు ఆరునెలలు పగలు, ఆరునెలలు రాత్రి. దక్షిణాయానం రాత్రికాలం. ఈ చీకటి తొలగి దేవతలు వెలుగులోకి వస్తారు. అంటే వారికి పగలు ప్రారంభమైనట్టు. అందుకే ఆ రోజు ఉపవాసం పుణ్యప్రదం. బ్రహ్మ స్వేదబిందువు నుండి రాక్షసుడు జన్మించాడని, బ్రహ్మ ఆజ్ఞతో ముక్కోటి ఏకాదశి నుండి అన్నంలో నివసిస్తాడని పురాణ కథనం. అందుకే ఆ రోజున భోజనం మాని ఉపవాసం ఉండాలంటారు. ఏడాదిలో 24 ఏకాదశుల్లో ఉపవాశం ఉంటే వచ్చే మొత్తం ఫలితం ముక్కోటి ఏకాదశి రోజున లభిస్తుంది.

ఈ ఏకాదశి వ్రతాన్ని గృహస్థులందరూ ఆచరించవచ్చు. ఏకాదశి దీక్ష ముఖ్యముగా ఉపవాస ప్రధానము. గరుడ పురాణములో

"ఉపోష్య ఏకాదశ్యాం నిత్యం పక్షయోరుభయోరపి|

కృత్వాదానం యథాశక్తి కుర్యాశ్చ హరిపూజనమ్ ||" అని చెప్పబడినది. అనగా ఉపవాసం, దానం, హరి పూజ అనేవి ఏకాదశి వ్రతములో ముఖ్యమైన విశేషాలు. ఏకాదశి నాడు ఉపవాసమున్నవారు ద్వాదశినాడు విష్ణుపూజ చేసి ఆ విష్ణువుకి నివేదించిన పదార్థాలను ఆహారంగా స్వీకరించాలి. విష్ణువుకు నివేదించకుండా ఆహారం స్వీకరిస్తే అది దొంగతనముతో సమానమని శాస్త్రాలు చెప్తున్నాయి.

విష్ణుపురాణం ప్రకారం వైకుంఠ ఏకాదశినాడు ఉపవాసం చేస్తే మిగిలిన 23 ఏకాదశులు ఉపవాసం ఉన్న ఫలితం కలుగుతుంది. ఏకాదశినాడు పూర్తిగా ఉపవాసం ఉండలేనివాళ్ళు పండ్లు, సగ్గుబియ్యం, పాలు, పెరుగు, మజ్జిగ తీసుకోవచ్చు. ధాన్యాలు కాని, పప్పుదినుసులు కానీ స్వీకరించరాదని పురాణాలు చెప్తున్నాయి.

❖❖❖❖❖

# మాధుర్యత

శ్రీమతి విజయ చావలి, సిడ్నీ





**పూ**లగుత్తులు పరిసరాల పరిమళాలు వెదజల్లుతాయి.

మల్లైనా, జాజైనా,సంపెంగైనా,గులాబైనా
దేని ప్రత్యేకత దానిదే.

**కం**చంలోని భక్ష్య భోజ్యాలు నోరూరిస్తాయి

గారైనా,బూరైనా,బొబ్బటైనా,అరిసైనా
వేటి రుచి వాటిదే

**క**నుల కింపైన దృశ్యాలు మనోరంజకాలు

లోయైనా,చెట్టైనా,గుట్టైనా,పువ్వైనా
వేటి అందం వాటిదే

**చె**వుల కానందం శ్రావ్యతనిచ్చే స్వరాలు,వాద్యాలు

వీణైనా,వాయులీనమైనా,మృదంగమైనా,మురళైనా
అవి కలిసైనా,విడివిడిగానైనా

**జీ**వితాన మధురిమలు ఆస్వాధించాలి

ప్రతీదశలోని మాధుర్యతని అనుభవించాలి.

**అ**మాయకత్వపు బాల్యం అదో వరం.

కల్మషమెరుగని నవ్వు కపటమెరుగని మనసు

**నూ**త్న యవ్వనము,ఆవేశాలు కౌమారం సొత్తు

ఏదేదో సాధించాలనే ధీమా
ఎంత కష్టమైనా వోర్చుకునే శ్రమా

**త**లపండు అనుభవాల మాటున

తల పండు మిడి వయసు చాటున

బాధ్యతలు బరువులు

ఆయాసాలు, ఆరోగ్య భంగాలు

సంతోషాలు, విజయపధాలు

నిరాశలు,నిర్వేదాలు

**ఆ**నందించాలి ప్రతి క్షణాన్ని

ఆహ్వానించాలి ప్రతీ మార్పుని

గర్వంగా ఎలుగెత్తి చెప్పాలి

కొత్త సాంకేతికతని నేర్చుకొంటూ

కొంత సంపూర్ణత సాధించుకొంటూ

జీవన విలువల్ని కాపాడుకొంటూ

**స**త్సంగపు సాహిత్య సంభాషణముల సంఘటితమవుతూ

సన్నిహిత సజ్జన మిత్రుల సంతోషంగా సమ్మేళితమవుతూ

**పా**త కొత్త తరాల వారధిలవుతూ

అనుభవాల చాటున

అనుభూతుల మాటున

అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి

**వృ**ద్ధాప్యాన్ని ఆహ్వానించడానికి ఆయత్తమవాలి.

జీవితాన మరో దిశలో మలుపును ఆహ్వానించాలి.

❖❖❖❖❖



# నూతన వత్సర నిర్ణయం 2020

శ్రీమతి ఉష కరుణాకర్ శ్రీధర, సిడ్నీ




రాబోయే 2020 కై వేసి ఉంచాను గొప్ప పధకాలెన్నో నూతనముగ
రేకు పెట్టె లో సర్దాను మరి జ్ఞాపకాలన్నీ మడిచి నేర్పుగ
వేలకొద్దీ నిండిన ఫొటోల ఆనవాళ్లన్నీ చూపుతో గుండెల్లో దాచాను భద్రంగ
ఆశగా కొన్నా చదవని పుస్తకాలన్ని చూసాయి నావైపు దీనంగ
మరిమరి వాట్సాపు లో విన్నా పాటించని సూక్తులన్నీ  బుష్ ఫైర్ లా మండాయి తేలికగ
అనుకున్న ప్రణాళికలో సగమే పూర్తి కాగ మిగతా పనులు వెక్కిరించాయి కాలెండర్ లో
అర్ధమయింది నా స్మార్ట్ ఫోనే నా పరమ శత్రువని
దీనికి విరుగుడు ఇక తెలిసింది, బుద్ధి వచ్చింది
నూతన వత్సర నిర్ణయం ఖరారయ్యింది.

❖❖❖❖❖




❖❖❖❖❖

# చిత్తగించవలెను

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

ప్రొఫెసర్ పరాంకుశం గారు రిటైరయి ఐదు సంవత్సరాలయింది. ఆయన భార్య పేరు బిట్రవల్లి కామేశ్వరి. వారు ఆమెను మనసులో కసిగా బికారి అని పిలుచుకునే వారు. వారికి సంతానం లేదు. ఆవిడ పరాంకుశం గారి జీవితంలో ప్రవేశించిన దగ్గర నుంచి, ఆయన గొప్ప తాత్త్వికుడిగా మారిపోయారు. ఆయన భార్య క్రితం సంవత్సరమే కాలం చేసింది. అప్పటి నుంచి ఆయనకు కాస్త మనశ్శాంతి చిక్కింది. ఐతే ఆయనకు వంట రాదు. హోటలు భోజనం పడదు. ఆయన పరిస్థితికి జాలి పడి, అప్పటి నుంచి ఆయన దగ్గర చదువుకున్న గ్లోరీబాయమ్మ గారే పనికుర్రాడి చేత రోజూ క్యారియర్ పంపిస్తున్నారు. ఇంక ఆయనకు కాలక్షేపమల్లా ఇంట్లో ఉన్న పుస్తకాలన్నీ తిరిగి, తిరిగి చదువుకుంటూ వుండడం. ఎందుకంటే ఆయనకు టి.వి. అంటే ఎలర్జీ. ఆయన భార్య బ్రతికుండగా ఎడతెరిపి లేకుండా తెలుగు సీరియల్సన్నీ చూసేస్తూ, ఆయనకు టి.వి. అంటే విరక్తి కలిగించింది. ఇప్పుడు పొరపాటున టి.వి. రిమోట్ ఆన్ చేసి ఏదన్నా తెలుగు ఛానెల్ చూద్దామనుకున్నాడా, వెంటనే ఎలర్జీ వచ్చేసి, వంటినిండా తేళ్ళు, జెర్రులు పాకుతున్న ఫీలింగ్ వచ్చేస్తూ వుంటుంది.

ఒకరోజు పుస్తకాల బీరువా దగ్గరకు వెళ్ళి, ఏదన్నా పుస్తకం చదువుదామని తీయబోతుంటే ఆయన ఎప్పటినుంచో భద్రంగా దాచుకున్న చిరునామాల పుస్తకం బయట పడింది. మళ్ళీ ఒకసారి పునశ్చరణ చేసుకుందామని ఉబలాటం కలిగి, ఆ పుస్తకం చేతిలోకి తీసుకుని వచ్చి సోఫాలో కూర్చుని పేజీలు తిరగెయ్యసాగారు. మొదటి పేజీ తియ్యగానే 'ఎ' తో మొదలయ్యే వారి చిరునామాలన్నీ కనపడ్డాయి. ఆసక్తిగా ఒక్కొక్క పేరే చూస్తూ ఆలోచించసాగాడు.

'అనంతయ్య, .......బెంగళూరు.' ఓ! వీడు తను కలిసి ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి దాకా చదువుకున్నారు కదూ? వెధవ, దారుణంగా అల్లరి చేసేవాడు. ఏ క్లాసులో ఐనా సరే, ఎప్పుడూ బెంచీ ఎక్కే వుండేవాడు.'

'అరోరా......కేలిఫోర్నియా.' అవును. వీడు తను ఒక ప్రొఫెసర్ దగ్గరే రీసెర్చ్ చేసారు. వెధవ, మహా కాకారాయుడు. ఆ ప్రొఫెసర్ గాడికి రోజూ ఏదో ఒక కానుక చదివించుకునే వాడు. గురుకులంలో లాగ, ఆయనకి కాళ్ళు పట్టడం దగ్గరనించి అన్ని సేవలూ చేసేవాడు. అందుకే వాడికి తనకన్న ముందర డాక్టరేట్ వచ్చేసింది.

'అయ్యప్ప........కొండాపూర్' వీడు తన దగ్గర నౌకరుగా చేసేవాడు. వాడినెప్పుడూ తన భార్య ఏడిపించేసేది. ఏ పని చేసినా వంకలు పెట్టడం, వెధవా, కుంకా అంటూ తిట్టడం, అంతేకాదు, వాడిది కొండాపూర్ కావడం మూలాన, వాడిని అస్తమానూ 'ఒరేయ్, కొండాపూర్ కే పుండాకోర్!' అని పిలుస్తూ వుండేది. దానితో పాపం, తన భార్య పెట్టే సాధింపులు భరించలేక వాడు విసుగెత్తి మానేసాడు.

ఇలా ఒక్కొక్క పేరూ చదువుకుంటూ వాళ్ళతో తనకున్న అనుబంధం నెమరువేసుకోసాగాడు ప్రొఫెసర్ పరాంకుశం. కాని ఒక పేరు దగ్గరకొచ్చేసరికి ఆయన మైండ్ పూర్తిగా బ్లాంక్ అయిపోయింది. ఆ పేరు, రుద్రారం భిక్షపతి................ అరకులోయ. ఎవరీ రుద్రారం భిక్షపతి? ఎంత ఆలోచించినా ఆయనకు అస్సలు గుర్తు రావటం లేదు? తన భార్యది అరకులోయే. కాని తను ఎప్పుడూ ఈ భిక్షపతిని కలిసిన గుర్తు రావటం లేదే? అసలు తను అరకులోయకు ఆఫీసు పని మీద వెళ్ళినప్పుడు, తనకు ప్రభుత్వం వారు కేటాయించిన గెస్ట్ హౌస్ లో ఒకే ఒక్కరోజు ఉన్నాడు. అప్పుడు కూడా సెమినార్ లో తోటి ఉద్యోగస్తులను కలవడం, తన ఉపన్యాసం వినిపించడం మాత్రమే చేసాడు. ఇంక

ఎవరితోను పరిచయాలేమీ కలగలేదు. మరి ఎవరీ భిక్షపతి! ఆలోచిస్తున్న కొద్దీ అతడి బుర్ర వేడెక్కి పోవడమే గాని సమాధానం దొరకలేదు. ఇంక లాభం లేదనుకుని లెటర్ ప్యాడ్ చేతిలోకి తీసుకుని ఉత్తరం వ్రాయసాగాడు.

'అయ్యా, భిక్షపతి గారూ!,

నమస్కారం. నా పేరు ప్రొఫెసర్ పరాంకుశం. నేను రిటైరయినాక భీమవరంలో వుంటున్నాను. నా చిరునామాల పుస్తకం ఇవాళ యాధాలాపంగా తిరగేస్తూ వుంటే, అందులో మీ చిరునామా కనిపించింది. ఎంత ఆలోచించినా మీరు ఎవరో, మనం ఎప్పుడు, ఎలా కలుసుకున్నామో అస్సలు గుర్తు రావటంలేదు. మీరు అన్యధా భావించకండి. దయచేసి మనకు పరిచయం ఎలా కలిగిందో, నాకు గుర్తు చెయ్యండి. నాకు హోదా, పరపతి, పలుకుబడి బాగానే వున్నాయి. అందువల్ల మీకు ఏ విధమైన సాయం చెయ్యడానికైనా నేను సిద్ధంగా వున్నాను. ఇందుతో నా స్వంత చిరనామా వున్న కవరు జత చేస్తున్నాను. వెంటనే సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

చిత్తగించవలెను,

భవదీయుడు,

ప్రొఫెసర్ పరాంకుశం.'

ఆ ఉత్తరాన్ని భద్రంగా కవరులో పెట్టి అంటించాడు. కాసేపటిలో గ్లోరీబాయమ్మ పంపించిన కేరేజి వచ్చింది. ఆ కేరేజి తెచ్చిన అబ్బాయికి ఆ ఉత్తరాన్ని ఇచ్చి పోస్ట్ బాక్స్ లో వేయమని చెప్పాడు. అప్పటికి ఆయన మనసు కుదుట పడింది. ఇంక అక్కడినుంచి ఎప్పుడు సమాధానం వస్తుందా అని ఎదురుచూడడం మొదలుపెట్టాడు. పదిరోజుల తర్వాత భిక్షపతి నుంచి సమాధానం వచ్చింది. ఆతృతగా కవరు చింపి, ఆయన వ్రాసిన సమాధానం చదవసాగాడు.

'మహారాజశ్రీ ప్రొఫెసర్ పరాంకుశం గారికి,

రుద్రారం భిక్షపతి సవినయ నమస్కారములు. తమరు వ్రాసిన ఉత్తరం అందినది. ఎన్నో సంవత్సరాల తరువాత మొదటిసారిగా మీ ఉత్తరం అందుకున్నాను. ఈ సెల్ ఫోన్ల యుగంలో మీరు ఉత్తరం వ్రాయడం ఆనందం కలిగించింది. మీ సందేహం తీర్చడం నా బాధ్యతగా భావించి ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. చాలా సంవత్సరాల క్రితం తమరు అరకులోయ వచ్చినప్పుడు ప్రభుత్వ అతిథిగృహంలో విడిది చేసారు. అప్పుడు నేనే మిమ్మల్ని స్వాగతించి, విడిది గృహానికి తీసుకు వెళ్ళాను. అప్పుడు నేను ఆ అతిథిగృహంలో గుమాస్తాగా వుండేవాడిని. తమకు బస చూపించి, 'మీరు సదుపాయంగా వుండవచ్చును. మీకు భోజనం, ఉపాహారాలు ఇక్కడే సరఫరా చెయ్యబడతాయి. మా వంటమనిషి సమయం ప్రకారం మీ గదికి తీసుకు వచ్చి అందిస్తుంది.' అని చెప్పి వెళ్ళబోతుండగా, తమరు తమ చిరునామా పుస్తకం తీసి, అందులో నా చిరునామా వ్రాయమని అడిగినారు. ఎందుకు అని నేను అడిగితే, మళ్ళీ ఎప్పుడన్నా వచ్చేటప్పుడు, ముందుగా మీకు తెలియజేస్తాను, అని చెప్పినారు. అందువలన మీ పుస్తకంలో నా చిరునామా వ్రాసి ఇచ్చి వెళ్ళిపోయినాను. తరువాత తమరు వెళ్ళేటప్పుడు నేను మిమ్మల్ని కలవలేక పోయినాను.

ఇక, తమరు నాకు ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తాను అని దయతో వ్రాసినారు. నాకు తమరు చేయవలసిన మహోపకారం ఏనాడో చేసేసినారు. ఆ నాటి నుంచి నా జీవితం ఎంతో ప్రశాంతంగా, ఎటువంటి కలతలు లేకుండా గడిచిపోతున్నది. నేను జీవితంలో ఒక గొప్ప పొరపాటు చేసినాను. అది నేను వివాహం చేసుకోవడం. ఆ నాటి నుంచి నా జీవితంలో సునామీలు, భూకంపాలు, ప్రళయాలు సంభవించ సాగాయి. అనుదినం దిగులుతో కుమిలిపోతున్న తరుణంలో తమరు వచ్చి నాకు గొప్ప సహాయం చేసినారు. అది నా భార్య అయిన కామేశ్వరిని తమరు లేపుకు పోవడం. ఆవిడ

అతిథిగృహంలో వంటలక్కగాను, నేను గుమాస్తాగాను వుండేవాళ్ళము.  ఇంతకన్న వివరాలు మీకు చెప్పనవసరం లేదనుకుంటాను.  నమస్కారం.

చిత్తగించవలెను,

ఇట్లు,

రుద్రారం భిక్షపతి.

ఆ ఉత్తరం చదివి పరాంకుశం గారు విరక్తిగా ఒక నవ్వు నవ్వుకున్నాడు.

❖❖❖❖❖




❖❖❖❖❖




❖❖❖❖❖

# ఊ.....ఉక్కు.....ఉంగా.....

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్



పధ్నాలుగేళ్ళ కిషోర్ ఎనిమిది గంటలకే లేచి, బ్రష్ చేసుకుని, కుర్చీలో కూచుని, ఇంటర్నెట్ ఆన్ చేసి, ఫేస్ బుక్ ఓపెన్ చేసాడు. నోటిఫికేషన్స్ ఇంకా వస్తూనే వున్నాయి. క్రితం రోజు తను బర్త్ డేకి తీయించుకున్న ఫొటోకి అందరూ బర్త్ డే విషెస్ చెబుతూ, 'సూపర్, కిషోర్! నీ అందం నాకు ఈర్ష్య కలిగిస్తోంది. కిషోర్! నిన్ను చూస్తే ఏ ఆడపిల్లయినా మూర్ఛ పోవలసిందే. కిషోర్! ఐ లవ్ యూ.' అని భవాని ఫ్రెండిచ్చింది. ఇలా ఇంకా ఇంకా కామెంట్లు వస్తూనే వున్నాయి. లైకులు రెండు వందల దాకా వచ్చాయి. తన ఫొటోకి వచ్చిన లైకులు, కామెంట్లు చూసి ఆనందపారవశ్యంలో తేలియాడుతూ, తనని పొగుడుతూ కామెంట్లు పెట్టిన వాళ్లందరికీ ధన్యవాదాలు చెప్పాడు.

ఇంకా ఏమేమున్నాయో పోస్ట్ లు చూస్తున్నాడు. అరవయి ఏళ్ళ జానకమ్మ కాలు బొటనవేలు తెగిందట. కట్టు కట్టుకుని ఫొటో పెట్టింది. రెండువందల లైకులు, నూటయాభయి కామెంట్లు ఆవిడకి సానుభూతి కురిపిస్తూ......'జాగ్రత్త, రెస్ట్ తీసుకోండి.' 'మేడమ్, జాగ్రత్త, మీరు పనులేం చెయ్యకండి.' 'అమ్మా, జానకమ్మా! మీరు ఇలా దెబ్బ తగుల్చుకుంటే నాకు చాలా బాధగా వుంది. మీరెప్పుడూ సంతోషంగా వుండాలి.' 'అయ్యో, జానకొదినా! అలా ఎలా దెబ్బ తగిలించుకున్నావు? నా కంట్లో కన్నీరాగటల్లేదు. జాగ్రత్త, జానకమ్మా! ఈ వయసులో ఇలా దెబ్బలు తగిలించుకుంటే చూసేవాళ్ళూ, చేసేవాళ్ళూ కూడ వుండరు.' ఇలా........

మరో పోస్ట్ః సొట్టపడ్డ స్టీలుగిన్నె. పావని తన భర్త మీద కోపం వచ్చి... అన్నం తింటూ కనీసం బాగుందని మెచ్చుకోక పోగా, వంటల్లో కూరలో కారమెక్కువయింది, ఉప్పులో పప్పు తక్కువయింది, పులుసులో నీళ్ళెక్కువయాయని, భోజనం శుభ్భరంగా తినేసి వంకలు... అందుకే కోపం ఆపుకోలేక గిన్నె విసిరేసిందట! గిన్నె అంతా సొట్టలు పడింది. దానికే రెండువందలు లైకులు, అయిదు వందల కామెంట్లు.

మరో పోస్ట్ః ఇదికూడా వంటల గురించే. బృందట! ఆవిడ వంట చేస్తే అందరూ చాలా బాగుందని మెచ్చుకుంటారుట. కాని మొగుడుగారు మాత్రం ఎంత బాగా వంట చేసినా అస్సలు మెచ్చుకోడట. అసలీ మొగుళ్ళందరూ ఇంతేనేమో! పెళ్ళాం చేసే వంట నచ్చదు. ఇంకొకళ్ళు ఎంత చెత్తగా వంట చేసినా చాలా బాగుందని తింటారు. ఇలా ఎవరి మొగుళ్ళు పెట్టే బాధలు, వాళ్ళ అనుభవాలు చెప్పుకుంటూ కామెంట్లు పెట్టారు ఇల్లాళ్ళంతా. వాటికో ఏభయి కామెంట్లు.

ఒక సీతమ్మ గారు ఒక ఫొటోలో ఏవో వస్తువులు పెట్టి ఇవి పాతకాలంలో వాడేవారు. ఇవేమిటో చెప్పుకోండి?' ఇదొక పోస్టు.

ఇత్తడి మరచెంబు, కుంచం, తిరగలి, రోకలిబండ, రుబ్బురోలు, మడతమంచం, ఒత్తుల స్టౌ, గుండిగ, కాగు, ఉట్టి, కవ్వం, బాయిలర్, కుంపటి.  కొంతమంది అన్నీ కరెక్ట్ గా చెప్పారు.  కొంతమంది ఒకటి, రెండు చెప్పారు.  మరికొంతమంది ఎప్పుడూ మేము చూడలేదన్నారు.  వీటికీ లైకులూ, కామెంట్లూ బాగానే వచ్చాయి.

ఇంకో పోస్ట్: ఒకావిడ మధురంగా పాట పాడుతోంది.  'జయ జయ శారదా, జయకళా విశారదా' అంటూ.  మరీ భారీగా కామెంట్ లు రాలేదు గాని, గంగిగోవు పాలు గరిటెడైనను చాలు అన్నట్లు ఇచ్చిన కామెంట్లు కొద్దిమందే అయినా చాలా అద్భుతంగా పాడారు అంటూ నిజాయితీగా మంచి కామెంట్లు ఇచ్చారు.

ఇంకో పోస్ట్: ఒకావిడ భానుమతిగారి పాట 'శరణం భవ కరుణామయి కురుదీనదయాళో' అపశ్రుతులతో అత్యంత ఘోరాతిఘోరంగా పాడేస్తోంది.  ఏ కోణం లోంచి చూసినా వినసొంపుగా లేని ఆ పాట పాడిన ఆ గాయనీమణికి 'ఆహా, ఓహో, సూపర్ గా పాడారు.' అంటూ నూటయాభయి కామెంట్లు, రెండువందల లైకులు వచ్చాయి.

మరొక పోస్ట్: ఒక వెంకటమ్మ ఆ రోజు వండిన వంటలు.  మజ్జిగపులుసు, టొమాటో పప్పు, నల్లగా మాడిపోయిన బూరెలు, దొండకాయ కూర, అరటికాయ బజ్జీలు, నిమ్మ పులిహోర.  చూపులకే బాగాలేని ఆ వంటల ఫొటోలు పెడితే, నోరూరిపోతోందంటూ అందరూ కామెంట్లు, లైకులు.

మరొక సుబ్బమ్మ పోస్ట్: నల్లగా మాడిపోయిన దిబ్బరొట్టె పెట్టి, 'ఇవాళ శనివారం.  మా యింట్లో టిఫిన్ ఈ దిబ్బరొట్టే. '

దానికే అనేక కామెంట్లూ, 'వావ్!  చాలా బాగుంది. ఈ దిబ్బరొట్టె ఎలా చేస్తారో రెసిపీ చెప్పరా?  ప్లీజ్.' ఇలా ఇంకా అనేక కామెంట్లు.

ఇంకో విచిత్రమైన ఫొటో.  పుట్టింటినుంచి తెచ్చుకుని,ఎన్నాళ్ళనించో వాడుతున్న ఈ నా బుజ్జి చెంచా వంకర పోయింది.  నాకీ చెంచా వంకర అవుతే మా పుట్టింటి చెంచా కనక చాలా బాధగా వుంది.'  ఆవిడ చెంచా సెంటిమెంట్ కి అందరూ ఓదారుస్తూ, 'బాధపడకు చెల్లెమ్మా!  జీవితాలే శాశ్వతం కాదు.  చెంచా శాశ్వతమా?  మరొక చెంచా కొనుక్కోవమ్మా.'

'లేదన్నయ్యా!  ఇది నాకు అచ్చి వచ్చిన చెంచా.  ఎన్నేళ్ళనించో ఉప్మా ఈ చెంచాతోనే తింటాను.  అయిస్ క్రీం తెస్తే ఈ చెంచాతోనే తింటాను.  గులాబ్ జాం చేస్తే, ఈ చెంచాతోనే తింటాను.  మొన్న నా వేలు తెగితే ఈ చెంచాతోనే అన్నం తిన్నాను.'

ఆమెగారి చెంచా బాధకి చెంచాగాళ్ళందరూ తెగ బాధ పడిపోయి, ఆ చెంచాతల్లిని ఊరడిస్తూ ప్రస్తుతానికి ఎనభయి కామెంట్లు వచ్చాయి.

మళ్ళీ తనకి వచ్చిన నోటిఫికేషన్స్ చూసుకుంటున్నాడు కిషోర్.  తన బర్త్ డే ఫొటోలకిచ్చిన మిగతావాళ్ళు ఇచ్చిన కామెంట్లు చదువుతూ వుండగా,

'ఏరా కిషోర్!  తెల్లవారిందంటే చాలు.  పొద్దస్తమానూ ఆ ఇంటర్నెట్ దగ్గిరే కూచుంటావాయె.  ఇంట్లో బోలెడు పనులున్నాయి.  అందరూ తలో ఫోను, ఐ ప్యాడు, కంప్యూటర్ ల దగ్గర కూర్చుంటే, ఇంట్లో పనులెట్లా జరుగుతాయి?  అవి కూడెడతాయా, గుడ్డెడతాయా?  ఓ మూల రాధక్క పెళ్ళి.  ఇంకా దగ్గర బంధువుల్ని పిలవడానికి వెళ్ళాలి.  మీ అమ్మ, వదిన, నేను అందరం పెడుతున్నాం.  ఆ ఇంటర్నెట్ కట్టేసి ఇదుగో ఈ చంటి పాపాయిలని, చంటి బాబుని చూడు.  పాలు

పట్టేసారులే. ఏడిచే పిల్లలు కారు పాపం. ఒకవేళ ఏడుస్తే, అక్కడ పాల బాటిల్సున్నాయి పట్టు. వాళ్ళని చూస్తూ వుండు. మేము వెళ్ళొస్తాం.' అంటూ బామ్మ కామాక్షమ్మ ఆ పసిపిల్లల బాధ్యత అప్పగించి వెళిపోయింది.

ఆ గదిలో మూడు ఉయ్యాలలలో నాలుగు నెలలు, ఆరునెలల పిల్లలు, ఓ పెద్ద మంచం మీద మూడు నెలల పాప, నాలుగు నెలల బాబు, ఏడు నెలల కవలలు ఉన్నారు. వాళ్ళందర్నీ చూసాడు కిషోర్. 'ఈ పాపాయిల బాధ్యత నాకప్పగించి వెళిపోయారేమిటి, ఈ ఆడాళ్ళందరూ?' అనుకుంటూ,

'ఓ అమ్మా! ఓ ఒదినా! ఓ పెద్దక్కా! ఓ బామ్మా! ఓ అమ్మమ్మా! వీళ్ళనందర్నీ నేనెలా చూడాలే? మధ్యలో ఏడుస్తే ఏం చెయ్యను?' అంటూ అరిచినంత పని చేసాడు కిషోర్.

'అక్కడ పాల బాటిల్సు ఉన్నాయి కదా, పట్టరా.' అంటూ పట్టుచీరెల రెపరెపలతో సీతాకోక చిలకల్లా తయారయి రెండు కార్లలో వెళిపోయారు.

'హు!' అనుకుంటూ మళ్ళీ ఇంటర్నెట్ ఆన్ చేసాడు కిషోర్. ముగ్గురు పాపాయిలు పడుకున్నారు. ఇద్దరు చూస్తున్నారు. కేరింతలు నవ్వులతో 'ఊ, ఉక్కు, ఉంగా ' అనుకుంటూ వాళ్ళలో వాళ్ళు కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఇంటర్నెట్ లో ఏం చూద్దామన్నా మనసుకెక్కటల్లేదు. ఆ పసిపాపలని, బాబులని, వాళ్ళ కేరింతలని, ఆ బోసి నవ్వులని, వాళ్ళ కదలికలని, వాళ్ళు చెప్పుకునే 'ఊ, ఉక్కు, ఉంగా' ఊసులని పరిశీలనగా ఆనందంగా చూస్తూ వాటికి అర్థాలు వెతుకుతున్నాడు కిషోర్.

---

'ఊ....ఉక్కు....ఉంగా....'

'ఊ...ఉక్కు....ఉంగా.....'

'ఊ....ఉక్కు....ఉంగా....'

'ఊ....ఉక్కు....ఉంగా....'

ఆ బుజ్జిపాపాయిలు మట్లాడుకునే ఊ, ఉక్కు, ఉంగా మాటల అర్థాలు ఇలా అర్థమయాయి కిషోర్ కి.

---

'నీ పేరేమిటి?'

'నాకింకా పేరు పెట్టలేదనుకుంటా. అందుకే అందరూ బుజ్జి, చిట్టితల్లి, బంగారు తల్లి, నా రతనాలవల్లి, బుజ్జివరహా, చంటి తల్లి అంటూ పిలుస్తారు. నేనంటే అందరికీ బాగా ముద్దు. మా బామ్మకి మరీ ముద్దు. నాకు ఆవిడ పేరు పెడితే కనక, ఆవిడ మెళ్ళో బంగారు జిగినీ గొలుసు నాకిచ్చేస్తుందట.'

'నీకెలా తెలుసు?'

'మా బామ్మ అమ్మతో చెబుతూంటే విన్నాను.'

'మీ బామ్మ పేరేమిటి?'

'మా బామ్మ పేరా? మహాలక్ష్మి. అదేదో బారసాలలో ఏదో చేస్తారుటగా? అప్పుడు నాకు ఈ పేరు పెడతారన్న మాట. మరి నీ పేరేమిటి?'

'నా పేరా? సుమహరిత. ఈ పేరు మా పిన్ని సెలెక్ట్ చేసింది. అందరూ చాలా బాగుందని మెచ్చుకున్నారు. ఐనా అదేమిటో మరి, ఎప్పుడూ ఎవ్వరూ పూర్తి పేరు పెట్టి పిలవరు. నిన్ను పేరు పెట్టలేదని, చిట్టితల్లీ, బుజ్జితల్లీ, వరహా అని పిలుస్తారన్నావా, నన్నూ అలాగే పిలుస్తారు. ఎప్పుడన్నా ఒక్కొక్కసారి సుమాలూ అని మా అమ్మమ్మ పిలుస్తుంది. హరితల్లీ అని నాన్న పిలుస్తారు. ఎవరెల్లా పిలిచినా నేను నవ్వేస్తూ కేరింతలు కొడుతుంటే పెద్దాళ్ళందరూ నన్ను బాగా ఎత్తేసుకుని బుగ్గలు నొక్కేసి ఒకటే ముద్దులు పెట్టేస్తారు. మా పిన్నయితే....'

'పిన్నంటే ఎవరు?'

'మా అమ్మకి చెల్లెలట. ఏం, వుండు, చెప్పనీ. మా పిన్నికి నేనంటే బాగా ముద్దు వచ్చేసి, ఎవరూ చూడకుండా నా బుగ్గలు గట్టిగా గిల్లేస్తూ వుంటుంది. అప్పుడు నేను బిక్కమొహం పెడతా. అలా బిక్కమొహం పెట్టడమంటే మా పిన్నికి చాలా ఇష్టం. అలా బిక్కమొహం పెట్టినప్పుడు గబుక్కున సెల్ ఫోన్ లో ఫొటోనో, వీడియోనో తీసేసి ఫేస్ బుక్ లో పెట్టేస్తుంది. ఒకసారి అలా గిల్లుతే బాగా నెప్పెట్టి గార్ఠిగా ఏడ్చేసా. అప్పుడు అమ్మ, అమ్మమ్మ, బామ్మ ఇంకా బోల్డుమంది పెద్దాళ్ళందరూ వచ్చేసి ఒకళ్ళ తరవాత ఒకళ్ళు నన్ను ఎత్తేసుకుని 'ఏమ్మా, చిట్టితల్లీ? ఓరా నాన్నా? ఏమైందమ్మా? చీమ కుట్టిందా? ఏమే సీతా ఎందుకేడుస్తోందే?' అని మా పిన్నిని అడిగారు. వాళ్ళలా ఓమ్మా, ఏమ్మా అని నన్ననగానే మళ్ళీ మళ్ళీ బిక్కమొహం పెట్టి దుఃఖం వచ్చి ఏడ్చేసాను. అసలే నేను నెప్పెట్టి బాధగా వుంటే అలా బిక్కమొహం పెడితే నేను తెగ ముద్దొచ్చేస్తానని సెల్ ఫోన్ లో అందరూ బోల్డు ఫొటోలు తీసేసారు. అందుకే మా పిన్ని నా దగ్గిరకి రాగానే కోపంగా చూసి గట్టిగా ఏడ్చేస్తాను. అప్పుడందరూ ఏమైంది తల్లీ, అంటూ ఎత్తేసుకుంటారు. ఐనా ఏడుస్తాను. అప్పుడేమో మా అమ్మ ఎత్తుకుంటుంది. హమ్మయ్య, అమ్మ ఒళ్ళో సురక్షితంగా వుండచ్చులే అనుకుని ఠప్పుని ఏడుపు ఆపేస్తాను.'

ఉయ్యాలలో ఇద్దరు కవల పాపాయిలు వున్నారు.

వాళ్ళని మంచం మీద పడుకున్న ఐదు నెలల హిమజ అడిగింది, 'మీ పేర్లేమిటి?'

'స్నిగ్ధ సుకుమారి, స్వర్ణ సుకుమారి.'

'పేర్లు బాగున్నాయి. మీ వయసెంత?'

'నాలుగు నెలలు. మేము కవలపిల్లలం.'

'మీరు ఒక్కలాగే వున్నారు. ఆకలేస్తోందా? నోట్లో వేళ్ళేసుకున్నారు?'

'వేస్తోందో, వెయ్యటల్లేదో సరిగ్గా తెలియటల్లేదు. అందుకే నోట్లో వేళ్ళేసుకుంటున్నాము.'

'మరయితే ఆకలేస్తే ఏడవండి. అమ్మ వచ్చి పాలు పడుతుంది. ఎంత ఆకలేసినా ఏడవందే అమ్మయినా పాలు పట్టదు.' అంది సుమహరిత పాపం.

'అమ్మా, ఇంకా అందరూ ఎక్కడకో వెళ్ళారుగా? ఇప్పుడేడిస్తే మాత్రం ఎవరూరుకో బెడతారు?'

'అదుగో, ఆ కంప్యూటరు దగ్గిర మన కన్నా ఒక పెద్దబ్బాయి వున్నాడుగా? వాడికప్పజెప్పారు, మనల్ని చూస్తూ వుండమని. అందుకే మన మాటలు వింటూ మనవైపే చూస్తున్నాడు. ఆకలేస్తే ఏడవండి. మీ దగ్గిర రెండు పాల సీసాలున్నాయిగా, ఆ అబ్బాయి పడతాడు.'

ఇంతలో ఒక అయిదునెలల పాప నిద్దర్నించి లేచి ఒళ్ళు విరుచుకుంది. చుట్టూ గదంతా చూసింది, పాపాయిల్ని, ఇద్దరు బాబుల్ని, కంప్యూటర్ అబ్బాయిని. ఆ పాప లేవగానే కిషోర్ పాలసీసా తీసి పట్టించాడు. కాసిని పాలు తాగి తల అటూ ఇటూ తిప్పింది వద్దని. తన పక్కన పడుకున్న బాబుని అడుగుతోంది. 'నువ్వు బాబువా, పాపవా?'

'బాబునే అనుకుంటా. అందరూ నన్ను బాబు అనే పిలుస్తారుగా? నా వయసు ఆరునెలలు. నాది అమెరికా. నా పేరు విశ్రాంత్.' అంటూ మంచం మీద పాకుతూ చివరిదాకా వచ్చి పడబోతే, కిషోర్ గమ్మున పట్టుకుని ఎత్తుకున్నాడు. కిషోర్ ని ఎత్తుకోనివ్వకుండా కిషోర్ చేతుల్లో నించి గింజుకున్నాడు. కిషోర్ మంచం మీద పడుకోబెట్టాడు. మళ్ళీ దొర్లిపోతున్నాడు. ఉన్నట్లుండి బిక్కమొహం పెట్టి ఏడుపు లంకించుకున్నాడు. ఆడుకోడానికి బొమ్మలిచ్చాడు. డప్పు వాయించే బొమ్మకి కీ ఇచ్చి ఆన్ చేసాడు. ఆ బొమ్మ డప్పు వాయిస్తోంది గాని వాడేడుపు మాత్రం మానలేదు. మధ్య మధ్యలో బిక్కమొహం పెట్టి ఇంకా ఏడుస్తున్నాడు. మళ్ళీ పాలు పట్టి చూసాడు. తోసేసాడు. ఈ సారి ఇంకా గట్టిగా ఏడుపు మొదలెట్టాడు. ఇల్లంతా దద్దరిల్లిపోయింది. వాడేడుపు ఆపటల్లేదు. వాడేడుపు చూసి మిగతా పిల్లలూ ఏడవడం మొదలెట్టారు.

ఇద్దరు చంటిపాపాయిలు మళ్ళీ కబుర్లు చెప్పుకుంటున్నారు.

'ఒకసారిలాగే నేనూ బాగా ఏడిచేసాను. అందరూ ఎత్తుకుని ఊరుకోబెట్టాలని చూసారు. కడుపు నెప్పేమో అనుకుని, అదేదో జిడ్డుగా వున్నది నా పొట్టకి రాసి ఆకేదో పెట్టి వేడిగా చేత్తో అద్దారు. ఐనా నేను ఏడుపు ఆపలేదు. ఆకలేమో అని పాలు పట్టారు. ఏమన్నా చీమో, దోమో కుట్టిందేమో అని అందరూ అనుకున్నారు. మళ్ళీ పాలు బలవంతంగా తాగిద్దామని అనుకున్నారు. ఇలా అందరూ, 'ఓమ్మా, ఓమ్మా, ఏమైయిందిరా చిట్టితల్లిగాడూ?' అంటారే గాని నేనంత ఏడుస్తూంటే నేనెందుకేడుస్తున్నానో ఒక్కళ్ళూ అర్థం చేసుకోలేదు.'

'ఎందుకేడిచావు?' అడిగింది ఇంకో పాప.

'మరేమో, మరేమో... నాకు నేపీ మార్చాలి. అందుకే ఏడిచాను.'

'అయ్యో, పాపం! మరి తరవాతన్నా మార్చారా?'

'ఆ, ఎవరో తాతయ్య నేపీ మార్చాలేమోనే అని నా బాధ అర్థం చేసుకుని మంచి సలహా ఇచ్చాడు.'

'ఇప్పుడే కదా, మార్చాను?' అంటూ మళ్ళీ చూసి అప్పుడు ఇంకో నేపీ వేసింది మా అమ్మ.'

'అయ్యో, పాపం! ఈ సమస్య ప్రతి చంటి పాపలకి, బాబులకి వుండేదే. మనం వాళ్ళని అర్థం చేసుకుంటాం గాని, మన బాధ ఈ పెద్దాళ్ళు అస్సలు అర్థం చేసుకోరెందుకో?'

'ఐతే పాపం ఆ బాబు కూడా అందుకే ఏడుస్తున్నాడేమో పాపం! ఆ కంప్యూటరబ్బాయికి తెలిసుండదు పాపం. వాళ్ళ అమ్మ వస్తే గాని ఊరుకోడు.'

ఇంతలో ఆ బాబు మంచం మీంచి కిందకి ఎలాగో దిగి పాక్కుంటూ గదిలోంచి ఏడుస్తూ వెళిపోతున్నాడు వాళ్ళ అమ్మ కోసం. ఆ కంప్యూటరబ్బాయి ఎత్తుకున్నా గింజుకుని చేతుల్లోంచి దిగిపోతున్నాడు. పాపం వాడికేం కష్టమొచ్చిందో? వాడు పాక్కుంటూ, గుక్క పట్టి ఏడుస్తూ వీధి గుమ్మం దాకా వాళ్ళ అమ్మ కోసం వెతుక్కుంటూ పాక్కుంటూ వెళ్ళాడు. అప్పుడే కారులోంచి పట్టుచీరలు కట్టుకుని సీతాకోకచిలుకల్లా తయారై వెళ్ళిన ఆ పసిపిల్లల అమ్మలు, అమ్మమ్మలు కారుల్లోంచి దిగారు. 'అయ్యో, వీడింతగా ఏడుస్తోంటే పాలు పట్టద్దురా కిషోర్?' అంటూ తమ్ముడ్ని మందలించింది పెద్దక్క సుమతి.

అమ్మలందరూ వాళ్ళ చంటిపిల్లలని ఎత్తుకుని ముద్దులాడారు. వాళ్ళ అమ్మలని చూడగానే బిక్కమొహాలు పెట్టి ఏడుపు లంకించుకుని వాళ్ళ అమ్మలని గట్టిగా హత్తుకుపోయారు.

'ఏరా కిషోర్? ఏమన్నా విసిగించారా? ఆడించలేకపోయావా?'

'హు! వాళ్ళని ఎంత బాగా చూసానో, పాల బాటిల్స్ పట్టి, బొమ్మలతో ఎంత ఆడించానో, ఎంత ఓదార్చానో మీకేం తెలుసు? ఆఖరికి ఎంత ఆడించినా ఆ విశ్రాంత్ గాడు ఏడుస్తూనే వున్నాడు. పాలు తాగడు. గుక్క పట్టి ఏడుస్తాడు. వాడి బాధేమిటో నాకు తెలీదు. మీ చంటిపిల్లలందరినీ నా ఒక్కడి మీద ఒదిలేసి హాయిగా మీరందరూ వెళిపోతారా? పైగా వాడేడిస్తే నన్నే అంటారే?' కోపంగా అరిచాడు కిషోర్.

'అయ్యో పాపం, నేపీ మార్చాలిరా. వాడందుకే ఏడిచాడు.'

'బాగుంది. ఆ నేపీలు ఎలా మార్చాలో నాకేమైనా తెలుసా? నన్నే అంటారు మీరంతా. ఓ మూల నాకు రేపు ఎగ్జామ్ వుంది.'

చంటిపిల్లలు మాట్లాడుకునే 'ఊ, ఉక్కా, ఉంగా' మాటలకి అర్థాలు ఎలా వుంటాయో స్టడీ చేసాను, వాటి అర్థాలిలా వుంటాయంటూ ఫేస్ బుక్ లో పోస్ట్ పెట్టాడు కిషోర్.

ఆ పసిపిల్లల మాటలకు అర్థాలు చాలా బాగా చెప్పావంటూ అందరూ అభినందిస్తూ ఫేస్ బుక్ లో వందలకొద్దీ కామెంట్లు పెట్టారు.

టి.వి.లో ప్రతి ఛానెల్ వాళ్ళు 'ఊ, ఉక్కు, ఉంగా ప్రోగ్రాం' అంటూ పెట్టి కిషోర్ ని ఇంటర్వ్యూ చేస్తున్నారు.
ఇదేదో టైటిల్ సినిమాకి బాగుంటుందని 'ఊ, ఉక్కు, ఉంగా' అని సినిమా తీస్తున్నారు.ఇప్పుడదే టి.వి.99 లో 'ఊ, ఉక్కు, ఉంగా' పాటల ఆడియో రిలీజ్ ఫంక్షన్ గ్రాండ్ గా జరుగుతోంది, మీరందరూ కూడా చూడండి.

❖❖❖❖❖

"పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి" ఘంటసాల గారి ముఖచిత్రం తో ఈ నెల వాహిని ఆనందరాగం పలికించింది. సాంకేతికతను, సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాలనే చక్కటి సూచన చేసారు. పెయ్యేటి రంగారావుగారి భగవద్గీత ఎన్నో తెలియని విషయాలను సరళమైన రీతిలో మాకు విశదీకరిస్తున్నారు. "బాపూ చిరస్మరణీయులు" చక్కటి ఊహాత్మక కథనం వినోదభరితంగా ఉంది. బుడుగు, సీగానప్రసూనాంబలను అందులో కలపిన రచయిత్రి మేధస్సుకు అభినందనలు. కాల చక్ర భ్రమణంలో పాత సంప్రదాయాలు రావాలి అని కోరుకుందాము. "ఆమె వర్సెస్ దేముడు" లో పెయ్యేటి రంగారావుగారు ఆడపిల్ల అరిటాకులా కాదు కంచుముక్కలా ఉండాలి అంటూ చక్కటి ఆత్మస్థైర్యాన్ని అందించారు. విజయ గారి "మనో నిబ్బరం" నేటి స్త్రీకి కావాల్సిన మరో కొత్త బలం. చాలా బావుంది. శ్రీమతి డి. కామేశ్వరి గారి "దీప భ్రమరన్యాయం" చదివి ఆడపిల్లలు ఆకర్షణలకు లొంగకుండా తమ కెరీర్ వైపు ద్రుష్టి పెడితే బావుంటుంది అనిపించింది. "బంగారానికి అంత అందలమెక్కే యోగ్యత లేదు", బంగారు గాజులులో ఆలూరి పార్థసారథిగారు హ్రుదయ పుష్పాన్ని చక్కగా ఆవిష్కరించారు. శ్రీమతి రాచకొండ ప్రవీణగారి "భాషా ప్రభావం" లో తెలుగు భాష గురించి అందులో మాట్లాడమని బాగా చెప్పారు. "వాహిని" ఆద్యంతం చదవటానికి ఆసక్తికరంగా ఉంది.

శ్రీమతి షామీరు జానకీ దేవి, హైదరాబాదు.




**Dr. Murali Thiruvengadam**
MBBS, FRACGP

Principal GP, Conjoint Lecturer
Western Sydney University

Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam

RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE

P: (02)88891383 | F: (02)86254326

# Bulk Billing

OPEN 7 DAYS

New Medical Centre at
## Quakers Hill

Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm

G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763

88891383
Fax: 86254326

www.railwayroadmedical.com.au

# వధువు కావలెను

శ్రీ రాచకొండ మల్లికార్జున రావు, సిడ్నీ

**వధువు కావలెను**
వ్యవసాయ దారుడు, 37 సం. BSc passed. అరకు వాలీ కొండ దిగువ గ్రామంలో నివాసం. వెకకా ముందూ ఎవ్వరూ లేరు.
High School వరకు చదువుకున్న అమ్మాయిలు స్వతంత్రంగా కొత్త జీవితాన్ని, పల్లె ప్రాంతంలో మొదలు పెట్టడానికి ఇష్టపడే వారు ఈ దిగువ చిరునామాకు తమ వివరాలు పంపగలరు.
ఆంధ్ర ప్రభ #1569

సునీల దృష్టి coffee table మీద తెరచి ఉన్న ఆదివారం వార్తా పత్రికలో Matrimonial Section లో "వధువు కావలెను" అని box లో ఉన్న ప్రకటనపై పడింది. ఎప్పుడూ పట్టించుకోని తనకి ఆ రోజు ఎందుకో తీసి చదవాలనిపించింది.

సునీల ఒక స్కూల్ టీచర్ గారి అమ్మాయి. High School వరకు వాళ్ళ నాన్నగారి స్కూల్ లో చదువుకుంది. ఆ రోజుల్లో ఆడ పిల్లలు కాలేజీలకు వెళ్ళడం అరుదు. పైగా వేరే పట్టణానికి వెళ్ళి చదవడం అసంభవం. అయినా నాన్నగారి ప్రోత్సాహంతో BA ప్రైవేట్ గా చదివి పాస్ అయ్యింది. డిగ్రీ ఐన సంవత్సరంలోనే దురదృష్ట వశాత్తు బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను పోగొట్టుకుంది సునీల.

ఆ రోజుల్లో ఆడపిల్లలు ఒంటరిగా వైజాగ్, హైదారాబాద్ వంటి పెద్ద పట్టణాలకి వెళ్ళి ఉద్యోగాలు చెయ్యడం అరుదు. బొబ్బిలిలో రావుబహద్దూర్ రుద్ర ప్రసాద్ గారి ఇంట్లో వారి పిల్లలకి ప్రైవేట్ tutor గా చేరింది. వారికి హరిత, హరిణి అని కవల పిల్లలు. వారి దివాణం లోనే outhouse లో బస. ఇంట్లో పిల్లలాగే చూసుకుంటారు. గత 8 సంవత్సరాలుగా అమ్మాయిలకి English, science, maths మొదలైనవి చెప్పుతోంది. ఇప్పుడు మెట్రిక్ పరీక్షలకు చదువుతున్నారు.

ప్రతి ఆడ పిల్లలాగా తనుకూడా పెళ్ళి గురించి ఎవరో రాజకుమారుడు వస్తాడని ఆశతో కలలు కనేది. తల్లిదండ్రులు లేక తనకి పెళ్ళి పేరంటం, అచ్చట ముచ్చట చూసేవారు లేక ఆ ఆశలు అడియాశలయ్యాయి. కాలం గడిచే కొలది ఆ ఊహలు రావడం మానేశాయి. ఇరవై తొమ్మిది సంవత్సరాలు వచ్చేశాయి. ఇక ఒంటరి జీవితమే తన నుదుట రాసి ఉందని విధికి రాజీ పడింది సునీల.

ఇప్పటి వరకు బ్రతుకు బాగానే ఉంది. హరిత, హరిణి మెట్రిక్ అయ్యాక వాళ్ళకి పెళ్ళిళ్ళు అయ్యాక అత్తారింటికి వేడితే తన గతి ఏమిటా అని ఆలోచనలో పడింది సునీల. భవిష్యత్తులో దారి తెన్ను కనబడటం లేదు. మరింత ఆలస్యం కాకముందే ఆ దారేదో తానే వెతుక్కోవాలని నిర్ణయించుకుంది సునీల. ఆ ప్రకటన మరోసారి చదివింది. ఇతనెవరో నిరాడంబరుడిలా ఉన్నాడు. పైగా తనలాగే ఒంటరి వాడు. దీనికి తానే సమాధానం ఇస్తే ఎలా ఉంటుంది? అని ఆలోచనలో పడింది సునీల.

***

మురళీ కృష్ణ చిన్నతనంలో వాళ్ళ అమ్మమ్మ చనిపోతూ తన పేరనున్న 50 ఎకరాల భూమి మనమడి పేర రాసింది. గత అనేక యేళ్ళుగా ఆ భూమిని కవులుకి ఇచ్చారు. మురళి గత ఐదు సంవత్సరాలుగా దాన్నిపై సొంత వ్యవసాయం చేస్తున్నాడు.

మురళి తన పొలంలో వరి, చెరకు, కందులు, మొక్కజొన్న వంటి పంటలు పండించి వాటిని దగ్గరలో ఉన్న పట్నంలో wholesale వర్తకులకు అమ్ముతాడు. తాను పొలంలో ఉన్న రెండు గదుల పెంకుటింట్లో కాలక్షేపం చేస్తాడు. వారాని కనీసం రెండు రోజులు పట్నానికి వెడతాడు. పట్నం వెళ్ళినప్పుడల్లా పనులు పూర్తి చేసుకుని క్లబ్ లో కొంతసేపు friends తో టైమ్ గడుపుతాడు.

ఈ వారం కూడా పట్నంలో ఎప్పటిలాగే పనులు పూర్తి చేసుకుని క్లబ్ లో అడుగు పెట్టాడు మురళి. చిన్న టౌన్ మూలంగా అక్కడ ఒకరికొకరు బాగా తెలుసు. క్లబ్ ఓనర్ సురేష్ కి హల్లో చెప్పి డ్రింక్ ఆర్డర్ చేసి కూర్చున్నాడు మురళి. కొంత సేపటికి సురేష్ తనకి ఒక ఉత్తరం వచ్చిందని, పోస్ట్ మాస్టర్ తనకి ఇమ్మన్నాడని చెప్పి ఒక ఉత్తరం మురళి చేతిలో పెట్టాడు. అది ఆంధ్ర ప్రభ నుండి అని కవర్ మీది అడ్రెస్ చూసి తెలుసుకున్నాడు.  అందులో విషయం ఏమిటో చదివితే తన ముఖంలో మార్పులు ఎవరికీ కనపడకుండా ఉండేలా ఒక మూల booth లోకి మారాడు. తన పేరాశ కాని మారుమూల గ్రామంలో ఒక రైతుకి భార్యగా జీవించదానికి ఎవరు ఒప్పుకుంటారు? అనుకుంటూ కవరు తెరచి అందులో ఉత్తరాన్ని చదివాడు.

*శ్రీ మురళీ కృష్ణ గారికి,*

*మీరు కోరిన విధంగా మీ ప్రకటనను గత మూడు వారాలుగా మా ఆదివారం ప్రత్యేక సంచికలో ప్రచురించాము. ఇప్పటి వరకు మీ ప్రకటనకు ఒకే ఒక్క జవాబు వచ్చింది. దానిని మీకు ఈ ఉత్తరంతో పాటు పంపుతున్నాము.*

*పై వారంతో మీరు ఇచ్చిన నాలుగు వారాల గడువు పూర్తవుతుంది. ఆ పైన ఏమి చెయ్యాలో తెలుపగలరు.*

*ఇట్లు*
*సబ్-ఎడిటర్, ఆంధ్ర ప్రభ*

దానితో పాటు ఆంధ్ర ప్రభ వారు పంపిన కవరుని విప్పి చదవడం మొదలు పెట్టాడు మురళి. చక్కటి దస్తూరీ కానీ చాలా చోట్ల కొట్టివేతలున్నాయి.  ఈమె ఎవరో మనసులో అనుకున్నది అనుకున్నట్టుగా రాసింది లేకుంటే ఇన్ని  కొట్టివేతలు ఎందుకుంటాయి అనుకుంటూ చదవసాగాడు మురళి.

*అయ్యా*

*మీ ప్రకటనకు నేనే బదులు ఇస్తున్నందుకు అన్యధా భావించవద్దు.  నా తరఫున బదులు ఇచ్చేవారెవ్వరూ లేనందున నేనే ఈ ధైర్యం చేస్తున్నా.*

*నా పేరు సునీల. వయస్సు 29 సం. BA చదివాను. నా తల్లిదండ్రులు పరమపదించారు. వారికి నేనొక్కతెనే సంతానం. నాకు పుస్తకాలు చదవడం, సంగీతం పాడడం ఇష్టం.*

*నేను ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలకు private tutor గా పని చేస్తున్నాను. భవిష్యత్తులో teacher గా ఉద్యోగం చెయ్యాలని లేదా private స్కూల్ నడపాలని నా కోరిక.*

*నా వ్యక్తిత్వాన్ని మన్నించే వ్యక్తిని నేను కోరుకుంటాను. కట్నం ఏమీ ఇచ్చే స్తోమత లేదు. కానీ నేను శక్తి వంచన లేకుండా సంసార బాధ్యతలను స్వతంత్రంగా నిర్వర్తించగలని చెప్పగలను.*

*నా గురించి మీకు మరే వివరాలు కావలసిన తెలుపగలను. మీ గురించిన మరికొన్ని వివరాలు పంపగలరు.*

*ఇట్లు,*
*సునీల*

ఇంత స్పష్టంగా రాయగలిగిన ఆ అమ్మాయి ఎంత మంచిదై ఉంటుందో.

***

తలుపుతట్టి లోపలకి వచ్చి "అక్క, నీకు ఉత్తరం వచ్చింది" అని అంజలి సునీలకు ఉత్తరం అందించింది. సునీల లాగే అంజలి కూడా దివాణంలో పనిచేస్తుంది.

*సునీల గారికి*

*నా పేరు మురళీ కృష్ణ. వయస్సు 37 సం. BSc చదివాను. నేను ఈ గ్రామంలో ఒంటరిగా వ్యవసాయం చేస్తూ ఉంటాను. 50 ఎకరాల వ్యవసాయం. వరి, చెరకు, మొక్కజొన్న మొ. పంటలు పండిస్తాను. మా పొలం లోనే నేనుండే రెండు గదుల పెంకుటిల్లు.*

*కొండలపై ఎత్తైన పచ్చని చెట్లు, పైనుంచి జారే చిన్న చిన్న జలపాతాలు, కిందకి పారే సెలయేళ్ళు, మాపొలంలోనే ఉన్న వ్యవసాయ చెరువు, అనేక రకాల పక్షులు వాటి కూతలు, చల్లని కొండగాలి మొదలైన ప్రకృతి కానుకలతో మా ప్రాంతం ఎంతో రమ్యత సంతరించుకుంది.*

*ఈ గ్రామంలో ఒక్క elementary స్కూల్ తప్ప ఇంకేమీ లేవు. పక్కన 10 కి. మీ. దూరంలో చిన్న టౌన్ ఉంది. అక్కడ high school, కాలేజీ, హోటళ్ళు, క్లబ్, సినిమాహాళ్ళు, post office, bus stand, passenger బండ్లు ఆగే railway station, wholesale మార్కెట్ మొ. ఉన్నాయి. నేను తరచు టౌన్ కి వెళ్ళి వస్తూ ఉంటాను. పొలం గట్టున radio లో పాటలు వినడం, పాటలు పాడడం (సంగీతం రాదనుకోండి!), టౌన్ కి వెళ్ళినప్పుడు అప్పుడప్పుడు సినిమాలు చూడడం, హనుమాన్ వ్యాయామ శాలలో కసరత్తు, క్లబ్ లో కొంతసేపు friends తో టైమ్ గడపడం నా hobbies.*

*ఊళ్ళో ఆడపిల్లలు హై స్కూల్ కి వెళ్లడానికి సదుపాయాలు లేక ఎలిమెంటరీ స్కూల్ తర్వాత చదువు ఆపేస్తారు. ఒకవేళ మీరు పెళ్ళికి ఇష్టపడితే, మీరు అనుకున్నట్టు private school నడపడానికి ఊరి పెద్దలతోను, టౌన్ లో వనితా సంఘాలతోను మాట్లాడి కావలసిన ఏర్పాట్లు చేయగలను.*

*నా గురించి మీరింకేమి తెలుసుకోవాలనుకుంటున్నారో రాయండి. మీ గురించి ఇంకేమైనా వివరాలు మీకు నచ్చినవి రాయండి.*

*మీ జాబుకి ఎదురుచూస్తూ,*
*మురళి*

***

“అక్కా! ఇదిగో బా... దగ్గరనుంచి మళ్ళీ ఉత్తరం వచ్చింది” కొంటేగా అంటూ సునీలకు అందించింది కవరు అంజలి. “లేని పోని వరసలు కలపకు, చంపేస్తా!” అంది సునీల పైకి కోపం ప్రకటిస్తూ అందుకుంది కవరు. సందేహిస్తూ చదివింది మురళి రాసిన ఉత్తరం. వివరాలను బట్టి అతను సుముఖంగా ఉన్నాడని అనుకుంది సునీల. ఉత్తరం రాసి post office కి పరుగెత్తింది  పులకరిస్తున్న మనసుతో సునీల.

తాను జాబు రాసిన నాటి నుండి రోజు పట్నంలో post master ని ఆత్రంగా తనకు ఏమైనా ఉత్తరాలు వచ్చాయా అని అడగసాగాడు మురళి. ఆ ఉత్తరం రానే వచ్చింది.

క్లబ్ కి హుటా హుటిన వెళ్ళి తన favourite బూత్ లో కూర్చుని చదవసాగాడు.

*శ్రీ మురళీ కృష్ణ గారికి*

*మీరు వెంటనే జాబు రాసినందుకు ధన్యవాదాలు.*

*మీ వూరి వర్ణన చదివిన తర్వాత అది ఎంత అందంగా ఉంటుందో ఊహించుకోగలను. నాకు పల్లె వాతావరణం పరిచయమే.  మేము మా నాన్న గారితో పాటు అనేక పల్లెటూళ్ళలో నివసించాము.*

*నా భావాలను అర్థం చేసుకుని నాకు మద్దత్తు నియ్యగలనని రాశారు. చాలా సంతోషం.*

*ప్రస్తుతానికి నేను అడిగి తెలుసుకోవలసిన వివరాలు ఏమీ లేవు. ఇక పైన నేను మీ వూరు వచ్చి కాని, మీరు మా వూరు వచ్చి కాని ఒకరినొకరు కలవాలని నా అభిప్రాయం.*

*మీ నిర్ణయం గురించి ఎదురు చూస్తూ,*
*సునీల*

***

ఇలా ఒకరితో ఒకరు రెండు రోజులు కలుసుకుని సినిమాలు, షికార్లు, hotels లో భోజనాలు చేశారు. ఒకరి గురించి మరొకరికి మంచి అవగాహన కలిగింది.

“రేపు గుడికి వెళ్ళి మనం దేవుడి ముందు నిశ్చితార్థం చేసుకుందాం” అన్నాడు మురళి. సరే నంది సునీల.

అంజలి సాయంత్రం సునీల గదిలోకి వెళ్ళి, “బావ రేపు నిన్ను ఈ చీర కట్టుకుని గుడికి రమ్మన్నాడు” అని అంతకు ముందే మురళి తన చేతికిచ్చిన box ను సునీలకి అందించింది. ఈ మాటు వరస కలిపినందుకు సునీలకు కోపంరాలేదు. “అందులో blouse కూడా ఉందిట. అది try చెయ్. ఏమైనా సవరించాలంటే ఈ రాత్రే చేసేస్తా” అంది అంజలి.

మరునాడు ఉదయాన్నే లేచి తలకు స్నానంచేసి మురళి ఇచ్చిన చీర కట్టుకుంది. అంజలి జుట్టు దువ్వుతూ "బావ నువ్వు వాలు జడలో అందంగా ఉంటావన్నాడు" అంటూ వాలుజడ వేసింది. ఎప్పుడూ ముడి వేసుకునే సునీల వాలుజడలో తనను తాను చూస్తుంటే ఎందుకో వయసు కొన్ని సంవత్సరాలు వెనుకబడ్డట్టు, యవ్వనం సరికొత్తగా సంతరించుకున్నట్టు అనిపించింది.

ఇద్దరు గుడికి వెళ్ళి ఇద్దరి పేరున అర్చన చేయించుకున్నారు. దేముడి ముందు ఒకరి కొకరు కష్ట సుఖాలలో తోడూ నీడగా ఉండాలని, తమ మధ్య ఇటుపైన రహస్యాలు ఉండరాదని, భార్యా భర్తలుగా కలకాలం ఎరమరికలు లేకుండా జీవించాలని ఒకరికొకరు ప్రమాణం చేసుకున్నారు.

ఇదంతా జరుగుతున్నా మురళి మనసులో సునీలను మోసం చేస్తుతున్నానేమో ననే భయం పీడిస్తోంది. సమయం చూసుకుని త్వరలో తన గతం గురించి చెబుదామనుకున్నాడు.

"ఇంకా lunch కి టైమ్ ఉంది. కాసేపు పార్క్ కి వెడదాం" అని సునీలను ఒక పార్క్ కి తీసుకు వెళ్ళాడు మురళి. అక్కడ తిరుగుతూ ఉండగాఎవరి గురించి తాను భయపడుతున్నాడో, ఏ వ్యక్తి కంట పడకూడదనుకున్నాడో, ఆ వ్యక్తి ఒక పిల్లవాడితో ఆడుతూ కనబడ్డాడు. వెంటనే మురళి ముఖం కోపంతో, దుఃఖంతో ఎర్రబడింది. నిలువెల్లా కంపించిపోయాడు. అక్కడనుంచి వెంటనే వెళ్ళిపోదామన్నాడు. ఇంత సడన్ గా ఇలా ఎందుకన్నాడో అర్థం కాలేదు సునీలకి. "ఏమయ్యింది?" అని అడిగింది సునీల ఆశ్చర్యంగా. "తర్వాత చెప్తాను. నువ్వు ఇంటికి పద. సాయంత్రం వచ్చి కలుస్తాను" అని చెప్పి రిక్షా ఎక్కించి పంపేశాడు మురళి.

రిక్షాలో వెడుతున్న సునీల మనసు కలకలమైపోయింది. పార్క్ లో ఏం చూసాడు మురళి? ఈ మార్పుకి కారణం ఏమై ఉంటుంది అని పరి పరి విధాల ఆలోచించసాగింది సునీల.

***

భళ్ళున తలుపు నెట్టి ఇంట్లోకి ప్రవేశించాడు మురళి. అమాంతం వచ్చిన వ్యక్తిని పరిశీలించి చూసి

"చిన్న బాబు మీరా!" అన్నాడు రంగయ్య.

"ఔను నేనే. అమ్మ ఎక్కడ?" అని అడిగాడు మురళి.

"ఇంకెక్కడి అమ్మగారు బాబు? అమ్మ గారు మూర్ఛపోడం మీకు తెలుసు కదా! ఆ తర్వాత మీరు ఇల్లు విడిచి వెళ్ళడం, రాధమ్మ మరణం, కిశోర్ బాబుని బోర్డింగ్ స్కూల్ లో వేయడం...ఇవన్నీ అమ్మగారిని మానసికంగా రోజు రోజుకి కుంగదీశాయి. మంచం పట్టి మూడు నెలలలోపే చనిపోయారు."

"అంటే నా కిశోర్ బతికే ఉన్నాడా? పార్కులో నేను చూసింది నా కిశోర్ నా?" అన్నాడు సంతోషం, దుఃఖం, కోపం ఒకే సారి పెల్లుబుకుతూ.

రామచంద్ర రావు గారు మురళీ కృష్ణ తండ్రి. ఒక పెద్ద వ్యాపార వేత్త. మహా పట్టుదల మనిషి. తన ఆధిక్యం చెల్లించుకోడానికి ఎంతైనా చెయ్యగల సమర్థుడు. ఆయన వ్యాపారాల్లో భాగస్తుడు వీరభద్ర రావు. ఈయన డబ్బు మనిషి. ఈయన కూతురే రాధ. ఒకే ఒక్క కూతురు. చిన్నతనం నుంచీ మురళి, రాధ మంచి స్నేహితులు.  వీరభద్ర రావు "మన స్నేహం బంధుత్వంగా మారితే మన ఇద్దరి ఆస్తి మన పిల్లలే అనుభవిస్తారు" అని రామచంద్ర రావుని ఒప్పించాడు. రాధకి ఈ పెళ్ళి సుతరాం ఇష్టం లేదు. తన చిన్ననాటి స్నేహితుడిని భర్తగా అంగీకరించలేనని కాళ్లా వేళ్ళా పడి బతిమాలింది తన తండ్రిని. పైగా తాను ఇంకొకరికి మనసిచ్చానని కూడా చెప్పింది. అయినా తన ధన కాంక్ష రాధా మనసుని అర్థం చేసుకోలేదు. బలవంతాన్న తండ్రి మాటకు ఎదురు చెప్పలేని మురళి తో వివాహం జరిపించారు.

మొదటి రాత్రే రాధ తనకు జరిగిన అన్యాయాన్ని మురళికి చెప్పింది. మురళి అర్థం చేసుకున్నాడు. "నీ ఇష్టాన్ని ముందు తెలుసుకోకుండా బలవంతానికి లొంగి నిన్ను పెళ్ళాడినందుకు తప్పు నాదే" అని మురళి కుంగిపోయాడు.  రెండు కుటుంబాల గౌరవాన్ని కాపాడాలనుకుని ఆ ఇష్టం లేని కాపురాన్ని సాగించ దలిచారు ఇద్దరూ.

రెండు సంవత్సరాలకి కిశోర్ పుట్టాడు. వాడు పెరిగి పెద్ద అవుతున్నాడు. కానీ పైకి గంభీరంగా ఉండి కాపురం చేస్తున్నా, లోలోపల తన నాన్నపై కోపం, అనుకున్న వాడిని పోగొట్టుకున్నానన్న బాధ రాధను మానసికంగా కుంగదీస్తూనే ఉన్నాయి. అందరి మధ్య ఏకాంతంగా, యాంత్రికంగా జీవిస్తోంది తప్ప జీవితం మీద ఆశ కోల్పోయింది. ఈ క్షోభతో ఐదు గడ్డు సంవత్సరాలు గడిచాయి. ఏ మాత్రము రాజీ పడలేని రాధ తన ప్రాణాలు తానే తీసుకుంది. ఆ సమయంలో మురళి కలకత్తా ఏదో పనిమీద వెళ్ళాడు.

రామచంద్ర రావు, వీరభద్ర రావు పోలీసు కేసు కాకూడదని కూడాబలుక్కుని రాధ అంతిమ సంస్కారాలు మురళి వచ్చే లోపే జరిపించారు. అదే కాకుండా, మురళి తల్లి ఎంత మొత్తుకున్నా వినకుండా, కిశోర్ ని రాత్రికి రాత్రే boarding school లో జేర్పించమని ఢిల్లీకి పంపించేశారు మురళి తండ్రి. ఈ ఘోరాన్ని తట్టుకో లేక తల్లి మూర్ఛలో పడింది. మురళి రాగానే రాధ తన కొడుకు కిశోర్ ని చంపి తన ప్రాణాలు బలి తీసుందని, పోలీసు కేసు కాకూడదని వాళ్ళిద్దరి అంతిమ సంస్కారాలు వెంటనే జరిపించామని అబద్ధం చెప్పారు.

రాధ, కిశోర్ ల మరణానికి, అమ్మ మూర్ఛకి తానే బాధ్యుడినని మురళి ఎంతో దుఃఖించాడు. ఇక ఈ ఇంట్లో తనకు పనిలేదని విరక్తితో ఇల్లు వదలి వెళ్ళి పోయాడు.

"ఐతే నాన్నగారు ఎక్కడ?" అని అడిగాడు మురళి.

“ఆ గదిలో బాబు” అని office room వైపు చూపాడు.

మురళి రుస రుస లాడుతూ office room లో కి వెళ్ళాడు. రామచంద్ర రావు గారు పేపర్ చదువు తున్నారు. పక్కనే కిశోర్ ఆడుకుంటున్నాడు. “నాకెందుకు ఇంత అబద్ధం చెప్పి మోసం చేశారు?” అని గద్దించి అడిగాడు మురళి. సమాధానం చెప్పేలోపే “ఇంత కాలం నా కొడుకు పోయాడని చెప్పి నన్ను మభ్య పెట్టారు. రాధ తన కన్న కొడుకుని కూడా చంపేటంత క్రూరురాలా! అని కోపంతో ఇంతకాలం రగిలిపోయాను. వారి మరణాలకి కారణం మీకు ఎదురు చెప్పాలేని నేనే నని కుంగి పోయాను. నా కొడుకుని నాకు దూరం చేసి వాడికి తండ్రి లేకుండా చేశారు. నాకు నా కొడుకు, తల్లి లేకుండా చేశారు. మీరు మీ భార్య, కోడలు, కొడుకులను పోగొట్టుకున్నారు. పైగా నా కొడుకుని boarding school లో పడేసి వాడిని అనాథను చేశారు. ఇవన్నీ చేసి మీరు సాధించినది ఏమిటి? మీ ఘనతని ప్రదర్శించడం, ఒంటరి బతుకుతు తప్ప” అని ఎన్నెన్నో మాటలన్నాడు.

ఇవన్నీ వింటున్న కిశోర్ బిత్తతమొఖం పెట్టాడు. మురళి వైపు చూశాడు. కన్నీళ్ళు కారుస్తున్న మురళిని “నువ్వు నా నాన్నావా?” అని అడిగాడు. దుఃఖం ఆపుకోలేక వాడిని గట్టిగా హత్తుకుని వెక్కి వెక్కి ఎడుస్తూ “ఔను. ఇక పైన నువ్వు నా తోనే ఉండువుగాని” అన్నాడు మురళి. “నన్ను boarding school కి పంపనంటే నీతో వస్తా” అన్నాడు కిశోర్ అమాయకంగా.

***

అన్న ప్రకారం మురళి సాయంత్రం సునీలను కలవడానికి వెళ్ళాడు.

“మన పెళ్లి జరగదు. నన్ను క్షమించు” అన్నాడు మురళి వ్యాకులంగా.

“ఎందుకు ఇలా అంటున్నారు? ఇంతలో ఏమయింది? అంతా వివరంగా చెప్పండి” అని అడిగింది సునీల సూటిగా అతని ఎరుపెక్కిన కళ్ళలోకి చూస్తూ.

ఉన్నది ఉన్నట్టుగా చెప్పాడు మురళి. “ఏ ఆడపిల్లా పది సవత్సరాల కొడుకు ఉన్న రెండో పెళ్ళివాడిని చేసుకోడు. ఈ విషయం నీకు నేను ముందే చెప్పకుండా పెద్ద తప్పు చేశాను. నన్ను క్షమించు” అని తల వంచుకున్నాడు మురళి నేరస్థుడిలా.

“మీరు చెప్పిన దాంట్లో నాకు మీ తప్పేమీ కనబడటంలేదు. పరిస్థితులకు మీరు బలిపశు వయ్యారు తప్ప. రాధ మరణానికి మీరు కారకులు కానే కారు. ఇక పోతే చనిపోయాడనుకున్న కిశోర్ బతికే ఉంటే అంతకంటే ఆనందం ఏ తండ్రి కైనా ఇంకేముంటుంది?

మీ కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని దేముడి ముందు ప్రమాణం చేశాను. మీ పూర్వ గాథ ఇప్పుడు తెలిసినంత మాత్రాన నా నిర్ణయం మారదు. కిషోర్ కి తల్లినౌతాను సంతోషంగా" అంది సునీల.

సునీల మాటలు విన్న మురళి ఆమెను గట్టిగా గుండెకు హత్తుకుని ఆమె సహృదయాన్ని కొనియాడాడు.

ఈ లోగా రావుబహద్దూర్ గారు తిరిగి వచ్చారు. సునీల ఇప్పటిదాకా జరిగిన విషయాలు క్లుప్తంగా వారికి చెప్పింది. సునీల నిర్ణయాన్ని మెచ్చుకున్నారు అంతా. ఇక ఆలస్యం లేకుండా రిజిస్ట్రార్ ఆఫీసులో కొద్ది మంది స్నేహితులతో పెళ్ళి జరిగింది మురళీ – సునీలకు.

రావుబహద్దూర్ గారు పుష్కలంగా కానుకలు ఇచ్చారు సునీలకి. హరిణి, హరితలను తనకు ఉత్తరాలు రాస్తూ ఉండమని చెప్పింది. కళ్ళ నీళ్ళు పెట్టుకున్న అంజలికి "నీ పెళ్ళి బాధ్యత నాదే" అని ఓదార్చింది. మురళి తన భార్య సునీల, కొడుకు కిశోర్ లతో పాటు రైలు ఎక్కాడు. హఠాత్తుగా మలుపు తిరిగిన తన పరిస్థితులు తలచుకుంటూ, కొత్త జీవితాన్ని ఊహించుకుంటూ ప్రయాణం సాగించాడు.

**చివరిమాట**

సునీల పట్నంలో వనితా సంఘం మద్దత్తుతో ఊళ్ళో స్కూల్ పెట్టింది.

సునీల రాకతో ఆ వూరిలో ఆడ పిల్లలు ఉత్తేజితులయి కాలేజీ చదువులు చదువుకున్నారు.


కిశోర్ స్కూల్ తర్వాత టౌన్ లో కాలేజీలో చేరాడు. ఇంటినుంచి రోజు  scooter మీద వెళ్ళి వచ్చేవాడు.

మురళి తన వ్యవసాయంలో ఆధునిక పరికరాలతో మార్పులు తెచ్చి, లాభసాటిగా తీర్చాడు. పొలంలో పని వాళ్ళను లాభాల్లో భాగస్వాములను చేశాడు.

❖❖❖❖❖




SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145



# కామేశ్వరి



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra times are finishing and Varjyam times are start to finish - Standard or Daylight Saving Time (AEST/NZDT) as applicable in Australia.

## జనవరి 2020


శ్రీ వికారి పుష్య శు షష్ఠి నుండి మాఘ శు షష్ఠి వరకు


శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & కర్రా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>రా - 16:30 to 18:30 | Festivals & Holidays<br>1 – New Year's Day<br>14 - Bhogi<br>15 - Makara Sankranti<br>16 – Kanuma | **5**<br>శు నవమి 6:55<br>అశ్విని 17:58<br>వ 13:35 - 15:20 | **12**<br>బ పాడ్యమి 4: 9<br>పుష్యమి 17:17<br>వ 2:26 - 3:55 | **19**<br>బ నవమి 9:25<br>స్వాతి 5:49<br>వ 11:17 - 12:51 | **26** మాఘ<br>శు పాడ్యమి 10: 0<br>శ్రవణం 10: 8<br>వ 14:30 - 16:14<br>శిశిర ఋతువు |
| **సోమ**<br>రా - 7:30 to 9:30 | Sydney<br>Sun Rise Set<br>1 5:48 20:08<br>8 5:53 20:08<br>15 6:00 20:07<br>22 6:06 20:05<br>29 6:13 20:01 | **6**<br>శు దశమి 8:34<br>భరణి 19:45<br>వ 4:17 - 6: 0 | **13**<br>బ విదియ 1:36<br>బ తదియ 22:58<br>ఆశ్లేష 15:26<br>వ 5:6 - 6:35 | **20**<br>బ దశమి 8:20<br>విశాఖ 5:13<br>వ 9:11 - 10:46 | **27**<br>శు విదియ 11:41<br>ధనిష్ఠ 12:18<br>వ 20:18 - 22: 4 |
| **మంగళ**<br>రా - 15:00 to 16:30 | Melbourne<br>Sun Rise Set<br>1 6:01 20:45<br>8 6:07 20:46<br>15 6:14 20:44<br>22 6:22 20:41<br>29 6:30 20:37 | **7**<br>శు ఏకాదశి 9:31<br>కృత్తిక 20:59<br>వ 8:22 - 10: 3 | **14**<br>బ చవితి 20:13<br>మఖ 13:25<br>వ 2:26 - 3:53<br>వ 20:45 - 22:12 | **21**<br>బ ఏకాదశి 7:36<br>అనురాధ 5: 1<br>వ 10:41 - 12:18 | **28**<br>శు తదియ 13:49<br>శతభిషం14:57<br>వ 22: 6 - 23:53 |
| **బుధ**<br>రా -12:00 to 13:30 | **1** పుష్య<br>శు షష్ఠి 23:56<br>శతభిషం 7:3<br>వ 14:13 - 16: 0 AEDT<br>హేమంత ఋతువు | **8**<br>శు ద్వాదశి 9:41<br>రోహిణి 21:23<br>వ 13:15 - 14:53 | **15**<br>బ పంచమి 17:37<br>పుబ్బ 11:24<br>వ 18: 4 - 19:33 | **22**<br>బ ద్వాదశి 7:15<br>జ్యేష్ఠ 5:18<br>వర్జ్యం లేదు | **29**<br>శు చవితి 16:14<br>పూర్వాభాద్ర 17:45<br>వర్జ్యం లేదు |
| **లక్ష్మి**<br>రా -13:30 to 15:00 | **2**<br>శు సప్తమి పూర్తి<br>పూర్వాభాద్ర 9:55<br>వ 20:40 - 22:28 | **9**<br>శు త్రయోదశి 9:10<br>మృగశిర 21: 8<br>వ 2:56 - 4:31 | **16**<br>బ షష్ఠి 15: 5<br>ఉత్తర 9:38<br>వ 17:28 - 18:58 | **23**<br>బ త్రయోదశి 7:16<br>మూల 5:53<br>వ 4:15 - 5:53<br>వ 15:52 - 17:32 | **30**<br>శు పంచమి 18:46<br>ఉత్తరాభాద్ర 20:40<br>వ 4:31 - 6:19 |
| **శుక్ర**<br>రా - 10:30 to 12:00 | **3**<br>శు సప్తమి 2:28<br>ఉత్తరాభాద్ర 12:49<br>వర్జ్యం లేదు | **10**<br>శు చతుర్దశి 8: 4<br>ఆరుద్ర 20:22<br>వ 5:16 - 6:49 | **17**<br>బ సప్తమి 12:53<br>హస్త 8: 1<br>వ 15:34 - 17: 5 | **24**<br>బ చతుర్దశి 7:47<br>పూర్వాషాఢ 6:50<br>వ 15:20 - 17: 2 | **31** మాఘ<br>శు షష్ఠి 21:18<br>రేవతి 23:43<br>వ 10:12 - 12: 0 |
| **శని**<br>రా - 09:00 to 10:30 | **4**<br>శు అష్టమి 4:54<br>రేవతి 15:38<br>వ 2:14 - 4: 1 | **11**●<br>శు పూర్ణిమ 6:19<br>పునర్వసు 19: 1<br>వ 7:42 - 9:12 | **18**<br>బ అష్టమి 10:59<br>చిత్ర 6:41<br>వ 12: 5 - 13:38 | **25**●<br>బ అమావాస్య 8:34<br>ఉత్తరాషాఢ 8:20<br>వ 12:38 - 14:21 | School Holidays<br>Vic: Up to 28 Jan<br>NSW: Up to 28 Jan |

bindu trikona vasu kona dasara yugmam manvasra naga dala shodasa patrayuktam |
vruttatrayam cha dharani sadanatrayam cha Sri chakra raja vudithaha para devathayaha ||




SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

# దుష్టరక్షణ

"యువర్ ఆనర్, ఈ అమ్మాయి పేరు శృతి. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో, ఈ ఊర్లో, బతుకుదెరువు కోసం ఉద్యోగం చేసుకునే లక్షలాదిమంది అమ్మాయిలలో ఒకర్తి. పల్లెటూర్లో పొలాలు అమ్ముకొని, ఇళ్లు తాకట్టు పెట్టుకుని కాస్త మంచి చదువులు చదువుకుంటే, మంచి ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో భవిష్యత్ మీద ఆశ పెంచుకున్న ఓ దిగువ మధ్య తరగతి అమ్మాయి. ఇంజనీరింగు చదివింది. ఏడాదిగా చేస్తున్న ఉద్యోగ ప్రయత్నాలు ఫలించక, ఆఖరిగా ఖాళీగా ఉండటం కంటే దొరికిన ఉద్యోగమే చేద్దామనుకొని, ఓ కాల్ సెంటర్‌లో ఉద్యోగంలో చేరింది, కొద్దిపాటి జీతంతో ఆరునెలల క్రితం. ఊరికి దూరంగా కొత్తగా కడుతున్న అపార్ట్‌మెంట్స్‌లో అద్దె చవకని, ఆఫీసుకి దగ్గరని ఒక అపార్ట్‌మెంట్‌లో ఇంకో అమ్మాయితో షేర్ చేసుకొని ఉంటోంది. కాల్ సెంటర్ ఉద్యోగం, పనివేళలు మారుతుంటాయి. ఈ దుర్ఘటన జరిగిన రోజు తనని రిలీవ్ చేయాల్సిన అమ్మాయి అత్యవసర పనిపడి మామూలు కంటే రెండు గంటలు ఆలస్యంగా రావడం వల్ల శృతి ఇల్లు చేరేసరికి రాత్రి తొమ్మిది దాటింది. శృతి ఉండే అపార్ట్‌మెంట్ సందుకు ఇంకా రోడ్డు పడలేదు. ఆటో కూడా వెళ్లలేదు. అపార్ట్‌మెంట్ కట్టే రాళ్లు, రప్పలు, ఇసుకతో రోడ్డంతా నిండి ఉంటుంది. రోజూ మాదిరిగానే మెయిన్ రోడ్డు దగ్గర దిగి డబ్బవసరం ఉండటంతో ఏటిఎం దగ్గర డబ్బు డ్రా చేసుకొని, బ్రెడ్, పాలులాంటివి ఏవో కొనుక్కొని సందులోకి తిరిగింది." అప్పటివరకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు ప్రజెంట్ చేసి... "యువర్ ఆనర్, ఇప్పుడు ఆ రోజు ఏం జరిగిందో నా క్లయింట్‌ని ప్రశ్నించి అడిగేందుకు పర్మిషన్ కోరుతున్నాను" అన్నాడు ప్రాసిక్యూటర్ సదాశివం.

"పర్మిషన్ గ్రాంటెడ్" అంది మెజిస్ట్రేట్ జయలక్ష్మి.

శృతి బోనులో నిల్చున్నాక – "చూడమ్మా, ఆ రోజు రాత్రి జరిగిన సంఘటన వివరంగా చెప్పు" ప్రాసిక్యూటర్ అన్నాడు.

శృతి బెరుకుగా చూస్తూ "యువర్ ఆనర్ ఆ రాత్రి అసలే ఆలస్యం అయిందని గబగబా సామాను కొనుక్కొని ఇంటి దారి పట్టా. సందు ముందు ఈ అబ్బాయిలిద్దరూ మోటార్ సైకిల్ మీద కూర్చుని మాట్లాడుకుంటున్నారు. నేను సందులో కాస్త దూరం వెళ్లగానే వెనకాల నుంచి మోటార్ సైకిల్ చప్పుడు వినిపించి వెనుతిరిగి చూసేసరికి వాళ్లిద్దరూ నా ముందు మోటార్ సైకిల్ అడ్డు పెట్టారు. చీకటి సందు, ఎవరూ లేరు. ఒక్క క్షణం భయపడ్డా. 'ఏయ్ డబ్బు తీయ్' అన్నాడు ఒకడు. 'నా దగ్గర రెండొందలే వుంది. తీసుకోండి' అని బ్యాగులోంచి తీసి ఇచ్చా. మరోడు బ్యాగు లాగి డబ్బేం లేదని తేల్చుకొని 'పదరా, భలే బేరం దొరికింది' రెండొందలు జేబులో కుక్కుకుని అన్నాడు. రెండోవాడు అపుడే ఏదో తట్టినట్టు 'ఆగరా, డబ్బెలాగూ లేదు. పద కాసేపు ఎంజాయ్ చేద్దాం' అని నా చేయి పట్టుకొని లాగసాగాడు. రెండోవాడు మోటారు సైకిల్ దిగి పక్కన పెట్టి ఇద్దరూ నన్ను చీకట్లోకి లాగసాగారు. నా ప్రాణాలు పోయినట్టు బెదిరిపోయాను. గట్టిగా అరవబోతుంటే నోరు మూసేశాడు. ఆ క్షణంలో నాకర్థం అయింది వాళ్లిద్దరిని ప్రతిఘటించే శక్తి నాకు లేదు. ఏదన్నా ఉపాయంతో తప్పించుకోవాలి అనిపించి గట్టిగా పెనుగులాడి నోటిమీద చెయ్యి లాగి "ఆగండి, మీకేం కావాలో చెప్పండి. నన్ను వదలండి. మీకు ఏం కావాలో చెబితే ఇస్తాను."

"మాకేం కావాలో తెలియనంత చిన్నదానివా? కబుర్లొద్దు, నోరు మూసుకొని పద" అన్నాడు హేళనగా.

"మీకు కావాల్సింది నేనివ్వడానికి రెడీగా వుండగా ఈ బలవంతం ఎందుకు? ముందు చేయి వదులు. నన్ను చెప్పనీయండి."



ఇద్దరూ మొహాలు చూసుకున్నారు. చీకట్లో వాళ్ల మొహాల హావభావాలు కనపడకపోయినా వాళ్లు చెయ్యి వదలడంతో వాళ్ల ఆశ్చర్యం అర్థం అయింది. "మా ఇల్లిక్కడే వుంది. ఇంట్లో ఎవరూ వుండరు. నాతో వుండే అమ్మాయి నైట్ షిఫ్టకి వెళ్లిపోతుంది. పదండి అక్కడికి వెళదాం. ఈ రాళ్లు, రప్పలు, చీకటి, ఇదంతా ఎందుకు? ఇంటికెళ్లి హాయిగా ఎంజాయ్ చేద్దాం. నేనే పిలుస్తుంటే రేప్‌లు ఎందుకు?" విలాసంగా నవ్వి అన్నాను.

వాళ్లిద్దరూ తెల్లబోయారు. "ఏయ్, ఏమిటి గేమ్ ఆడుతున్నావా? నీ వెంట తీసుకెళ్లి అక్కడ అందరినీ పిలిచి పట్టిద్దామనా? మేం అంత వెర్రివెధవల్లా కనబడుతున్నామా? నీ ట్రిక్కులు మా దగ్గర కాదు, మళ్లీ చెయ్యి పట్టుకున్నాడు.

"ఒట్టు నా మాట నమ్మండి. మీకు నా సంగతి తెలియదు గదా, అందుకే అలా అనుకుంటున్నారు. ఇలాంటివి నాకలవాటే. అబ్బాయిలు నా రూమ్‌కొచ్చి పోతుంటారు. మీరూ రావచ్చు కానీ, ఒక్క విషయం, గంటకి నా రేటు ఐదువందలు. ఇద్దరు గదా వెయ్యి ఇచ్చారంటే ఇద్దరూ రండి." చాలా మామూలుగా అలవాటున్నదానిలా అన్నాను.

"వెయ్యి రూపాయలా? మా దగ్గర అంత డబ్బు లేదు. అయినా నీవిలాంటిదానివి అనుకోలేదు. ఉద్యోగం చేస్తున్న అమ్మాయివనుకున్నాం.

"ఎవరూ కావాలని చేయరు. గతిలేక చేస్తారు. డబ్బుల కోసం కక్కుర్తి. అప్పులు చేసి ఇంజనీరింగ్ చదివా, బోడి పదిహేనువేల జీతం, ఇంటద్దె, వూర్లో అమ్మకి పంపించాలి. అప్పు తీరాలి. నెలనెలా అప్పులే. అందుకే ఈ కక్కుర్తి తప్పదు మరి!" నమ్మకంగా అన్నా.

"నీవిలాంటి పనులు చేస్తున్నట్టు ఎవరికీ తెలీదా?"

"తెలిసేటట్టు చేస్తరా ఎవరన్నా? నా రూమ్మేటు లేనపుడు, ఎవరన్నా నామీద ఇంటరెస్టు చూపినపుడు పిలుస్తా. ఇంతకీ వస్తారా లేదా చెప్పండి."

"మా దగ్గర అంత డబ్బు లేదు" నసిగారు.

"సరే, ఆలస్యం అయిపోయింది. దక్కిందే దక్కుడు. పదండి తొందరగా."

"ఇందులో మోసం లేదుగా?" అనుమానంగా అన్నారు.

"ఏహె, పదండి. మిమ్మల్ని బయట పడేస్తే నేనూ బయట పడతాగా?



గప్‌చిప్‌గా నా వెంట రండి." నమ్మబలికా. ఇద్దరూ సందేహిస్తూనే కదిలారు. ఇంటి దగ్గరకి రాగానే తాళం తీసి "నెమ్మదిగా వచ్చేయండి లోపలికి" అని సైగ చేసి పిలిచి, లోపలికి వచ్చాకా "ఉండండి, పక్కింట్లో పాల ప్యాకెట్టు వుంది. ముందు టీ తాగుదాం" అంటూ చటుక్కున బైటకి వెళ్లి తలుపు లాగేసి గొళ్లెం పెట్టేశాను. తరువాత ఇరుగుపొరుగుని పిలిచి వాళ్ల సలహా ప్రకారం పోలీస్ కంప్లైంట్ ఇచ్చాను." శృతి చెప్పడం ఆపింది.

ప్రాసిక్యూటర్ లేచి నిల్చుని "యువర్ ఆనర్ నా క్లయింట్ సమయస్ఫూర్తి ఉపయోగించి, జరగబోయే ఆపద నుండి తప్పించుకుంది. వారిద్దరివల్ల హాని జరగకపోయినా, ఇలాంటి పనులు చేసేముందు అబ్బాయిలు కొన్నాళ్లయినా భయపడతారన్న ఉద్దేశ్యంతో తన పరువు పోయినా సరేనని పోలీస్ కంప్లైంట్ ఇచ్చింది. ఇలాంటి జులాయిల ఆట కట్టించాలని, తన తోటి అమ్మాయిలకి ధైర్యం ఇవ్వడానికి ముందుకు వచ్చిన శృతిని అభినందిస్తున్నాను. ఈ దోషులకు శిక్ష విధించి ఇలాంటి అమ్మాయిలకు ధైర్యమివ్వాలని కోర్టువారిని కోరుతున్నాను" ప్రాసిక్యూషన్ వాదన ముగించారు.

"డిఫెన్స్‌వారు తమ వాదన వినిపించవచ్చు" పర్మిషన్ ఇస్తూ అన్నారు జడ్జి.

"యువర్ ఆనర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన క్లయింట్‌ని చాలా తెలివిగా చక్కని కథ అల్లి, నా క్లయింట్స్‌ని దోషులుగా చిత్రీకరించే ప్రయత్నం చక్కగా చేశారు. యువర్ ఆనర్ ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం చీకటి సందులో ఆమెని వెంబడించి, బలాత్కారం చేయబోయారన్న ఆరోపణ చేశారు. ప్రాసిక్యూటర్‌గారు ఏ ఆధారాలతో నా క్లయింట్స్‌ని దోషులుగా నిర్ణయించారో తెఇయదు. వారిద్దరినీ దోషులుగా నిర్ణయించేముందు వారిద్దరినీ విచారించేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోర్టువారిని కోరుతున్నాను" అన్నాడు డిఫెన్స్ లాయర్ విశ్వనాథం.

"ప్రొసీడ్" జడ్జి పర్మిషన్ ఇచ్చారు.

ఆ రాత్రి రాజు, వెంకట్ అరెస్ట్ అయ్యాక, మర్నాడు ఆదివారం అవడంతో సోమవారం మెజిస్ట్రేట్ ముందు కేసు హియరింగ్‌కి వచ్చింది. దానికి ముందు శనివారం రాత్రి –

"లాయరుగారు, మా కుర్రవెధవలు తెలివితక్కువ వెధవలు. మా పరువు బజారున పడేసే దరిద్రపు పని చేశారు. పోలీస్ లాకప్‌లో ఉన్నారు. మీరే వాళ్లని

కాపాడాలి. నిజంగా ఏ తప్పూ చేయలేదు. తొందరపడి తప్పు చేయబోయి దొరికిపోయారు. మీరే కాపాడాలి. వాళ్లకి శిక్ష పడకుండా మీరే కాపాడాలి. మీరు కోరిన ఫీజు ఇచ్చుకుంటాం" ఇద్దరు తండ్రులు లాయరు విశ్వనాథం ముందు చేతులు జోడించారు. విశ్వనాథం కేసులని తలకిందులు చేసే చాకచక్యంతో పాటు మనిషి మొహం చూసి వారి అంతస్తులని అంచనా వేసేసి ఫీజులు అడిగే తెలివి, సామర్థ్యం వుందని ఆయన్ని తెలిసిన అందరూ అంటారు.

"నిజం దాచకుండా ప్రతి అక్షరం చెబితే, కేసు తీసుకునేదీ లేనిదీ చెపుతా" అన్నాడు దర్పంగా. అంతా విన్నాక "ఇదేం పెద్ద భయపడాల్సిన కేసు కాదు. నేరం జరగలేదు. జరిగే ప్రయత్నం మాత్రమే జరిగింది. రాజు, వెంకట్‌లతో మాట్లాడతా, సోమవారం కోర్టుకు రండి. ముందు బెయిల్‌కి ప్రయత్నిస్తా. బెయిల్ దొరుకుతుంది. నిశ్చింతగా ఉండండి." అభయం ఇచ్చి పంపాడు.

సోమవారం బెయిల్ దొరికి తరువాత ఇరవై రోజులకి కేసు హియరింగ్‌కి వచ్చింది.

"యువర్ ఆనర్, నా క్లయింట్స్ రాజు, వెంకట్‌లను విచారించేందుకు పర్మిషన్ కోర్టువారు ఇస్తే, ఈ కేసులో నిజానిజాలు బయటికి వస్తాయి."

"ఎస్, యూ కెన్ ప్రొసీడ్" జడ్జిగారు అన్నారు. రాజు, వెంకట్ బోనులోకి రాగానే "రాజు, వెంకట్ ఆ రాత్రి మీ ఇద్దరూ శృతి అనే అమ్మాయిని ఆ చీకటి సందులో బలాత్కారం చేయబోయారన్నది మీ మీద అభియోగం. ఆ రోజు రాత్రి తొమ్మిది గంటల వేళ ఆ సందులో మీరెందుకు వున్నారు? అన్నీ వివరంగా చెప్పండి."

"మేం ఇద్దరం అక్కడ కార్లు రిపేరు చేసే మోటార్ గ్యారేజీలో పనిచేస్తాం. షాపు కట్టేశాకా ఇద్దరం అక్కడ కూల్‌డ్రింక్ షాపు దగ్గర కూల్‌డ్రింక్ తాగుతూ కబుర్లు చెప్పుకుంటున్నాం. అప్పుడు ఈ అమ్మాయి..."

"అప్పుడేం జరిగింది?"

"ఈ అమ్మాయి ఎటియంలో డబ్బు తీసుకుని, షాపులో సామాను కొనుక్కొని వస్తూ మమ్మల్నిద్దరినీ చూసి ఆగింది. అదోలా చూసి, నవ్వుతూ 'ఏం చేస్తున్నారు? మా ఇల్లు ఈ సందులోనే వుంది వస్తారా ఇంటికి?' అంది కన్నుగీటి. 'డబ్బులున్నాయా?' అంటూ నవ్వుతూ అడిగింది.



"అబద్ధం... అబద్ధం... అబద్ధం చెప్తున్నారు యువర్ ఆనర్" శృతి లేచి అరిచింది వివర్ణమయిన మొహంతో.

"ఆర్డర్... ఆర్డర్... చూడమ్మా! నీవేం చెప్పినా ఇక్కడనించి చెప్పాలి. అలా అరవకూడదు. ముందు కూర్చో, నీకవకాశం, సాక్ష్యం అడిగినప్పుడు మాట్లాడాలి. ముందు కూర్చో" అంది జడ్జి. శృతి నిస్సహాయంగా లాయరు వంక చూసింది. ఆయన సంజ్ఞ చేసి కూర్చో అన్నట్టు చెప్పాడు.

"ఊ... తరువాత ఏం జరిగింది?" లాయరు ప్రశ్న.

"ముందా అమ్మాయి ఏమంటుందో మాకర్థం కాలేదు. ఆశ్చర్యంగా చూశాం. 'ఏంటి అర్థం కాలేదా? ఇంటికెళదాం, రండి రండి' అంది వయ్యారాలు పోతూ.

'ఎందుకు మీ ఇంటికి ఎందుకు రావడం?' వెర్రివెధవల్లా అడిగాం.

'ఏయ్, నాటకాలొద్దు, నేనెందుకు పిలుస్తున్నానో తెలీనట్టు నటించకండి. పాపం పాలు తాగే పసిపాపలు' చేత్తో బుగ్గ పిండింది" రాజు అన్నాడు.

"అబ్జక్షన్ యువరానర్, డిఫెన్స్ లాయరు కథ కల్పించి, నటింపచేస్తున్నారు. ఆ అమ్మాయి పిలిస్తే, తనే పోలీసు కంప్లైంట్ ఇచ్చి ఎందుకు అరెస్ట్ చేయిస్తుంది?" ప్రాసిక్యూటర్ అడ్డు తగిలాడు.

"అబ్జక్షన్ ఓవర్ రూల్డ్... ముందు డిఫెన్స్ వాదన పూర్తి కానీండి. క్రాస్ ఎగ్జామిన్‌లో మీ ప్రశ్నలు అడగవచ్చు" జడ్జి వారించింది.

"అప్పుడేం చేశారు ఇద్దరూ?" లాయరు మళ్లీ ప్రశ్నలు మొదలుపెట్టాడు.

"అప్పటికి మాకు ఈ అమ్మాయి అలాంటి రకమా అని అర్థమై ఆశ్చర్యపోయాం. రూమ్‌లాంటివి కొత్త సార్! ఒకసారి వెళ్లి చూద్దామా అనిపించినా భయం వేసి ఆగిపోయాం. 'ఏంటి, రారా మీరు. భలే బేరం తగిలింది' విసుక్కుని ఆ అమ్మాయి వెళ్లడానికి సందులోకి తిరిగింది.

'పదరా, పిలుస్తోంది. ఊరికే సరదాగా వెళ్లి చూద్దాం' అన్నాడు రాజు. ఇద్దరం మోటారు సైకిలెక్కి అమ్మాయి వెనక పోనిచ్చాం. ఆ అమ్మాయి వెనక్కి తిరిగి నవ్వి 'గుడ్ వస్తున్నారన్నమాట! ఏయ్ జరుగు' అంటూ రాజుని కాస్త ముందుకు తోసి మోటారు సైకిలెక్కింది. ఇంటికి వెళ్లాక లోపలికి వెళ్లాం అందరం. 'ఇదిగో నా రేటు మనిషికి ఐదొందలు తెలుసా, డబ్బులున్నాయా?' అంది.

ఇద్దరం మొహాలు చూసుకున్నాం. 'లేవు. నెలాఖరు, ఓ రెండొందలుంటుంది ఇద్దరిదీ కలిసి' అన్నాం. దాంతో మొహం మాడిపోయింది. 'ఏయ్, లేవండి. బలే బేరం, పొండి అవతలికి' అని కసిరింది. తరువాత మా చేతుల్లో పర్సులు లాక్కొని ఉన్న డబ్బంతా తీసేసుకుంది. మేం గట్టిగా ఆమె చేతిలోంచి పర్సు లాక్కోబోయాం అరుస్తూ. 'ఏయ్ నోరు మూసుకొని అవతలకి పొండి' అంది. మేం ఊరుకోలేదు. ఆమె చేతిలో డబ్బు లాక్కోబోయాం కోపంగా. ఇద్దరం పెనుగులాడాం. దాంతో ఆ అమ్మాయికి కోపం వచ్చి మమ్మల్ని ఒక్క తోపు తోసి బయటకు పరిగెత్తి తలుపు గడియ పెట్టి గట్టిగా అరచి అందరినీ పిలిచింది. అందరూ వచ్చి ఆ అమ్మాయి మాటలు నమ్మి పోలీసులను పిలిచారు" రాజు, వెంకట్ కథనం ముగించారు.

"యువర్ ఆనర్, ఇది అసలు జరిగిన సంగతి. తను అనుకున్నట్టు వాళ్ల దగ్గర డబ్బులు లేకపోగానే వున్న డబ్బంతా వాళ్లు వదలకపోయేసరికి కోపంతో వాళ్లని కట్టుకథ అల్లి పోలీసులకి పట్టించింది. యువర్ ఆనర్, ఈ రోజుల్లో అమ్మాయిలు తమ షోకులకి, షికార్లకి, సరదాలకి ఎక్స్ట్రా మనీ, ఈజీ మనీ సంపాదనకు అబ్బాయిలకి ఎర వేస్తున్నారు. తల్లిదండ్రులకు ఉద్యోగాల పేరుతో దూరంగా ఉంటూ, ఇలాంటి చిల్లర పనులు చేస్తూ, డబ్బు సంపాదిస్తున్నారు."

"అబ్జక్షన్ యువరానర్, డిఫెన్స్ లాయరు అమ్మాయిలను గురించి చాలా అవమానకరమైన, అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నా క్లయింట్ మర్యాదగల మధ్యతరగతి అమ్మాయి. ఆ అమ్మాయి మొహం చూడండి, ఎంత అవమానంతో, సిగ్గుతో చితికిపోయిందో?" శృతి ఎర్రబడిన మొహంతో కళ్లు తుడుచుకోవడం చూపిస్తూ అన్నాడు. శృతి తల దించుకుంది. "నా క్లయింట్ అలాంటి అమ్మాయి అయితే, గప్‌చిప్‌గా వూరుకునేది గానీ, ఇలా పబ్లిక్‌గా కోర్టుకెక్కి నిలబడేది కాదు. డిఫెన్స్ లాయరుగారు తమ క్లయింట్స్‌ని రక్షించుకోవడానికి చేసిన ప్రయత్నం ఇది!" గట్టిగా వాదించాడు ప్రాసిక్యూటర్.

"యువర్ ఆనర్, నా క్లయింట్స్ ఆ అమ్మాయిని బలాత్కార ప్రయత్నం చేశారనడానికి సాక్ష్యాలుంటే చూపాలి. కేవలం ఇరుగుపొరుగు ఆ అబ్బాయిలిద్దరూ గదిలో ఉండగా మాత్రం చూశారు. రాజు, వెంకట్ తమంతట తాము వెళ్లారా, ఆ అమ్మాయి పిలిస్తే వెళ్లారా? ప్రాసిక్యూటర్‌గారు చెప్పినట్టు ఆ అమ్మాయి తెలివిగా ట్రాప్ చేసి తీసుకెళ్లిందా అని చెప్పడానికి ఏ సాక్ష్యమూ లేదు. అలాంటప్పుడు నా



క్లయింట్స్‌ని దోషులుగా ఎలా చిత్రీకరిస్తారు? కేవలం ఆ అమ్మాయి మాట మీద నేరం ఎలా నిరూపిస్తారు యువర్ ఆనర్?" నిలేశాడు డిఫెన్స్ లాయర్.

"కోర్టు లంచ్ బ్రేక్ తరువాత విచారణ చేపడుతుంది. ఈలోగా ప్రాసిక్యూటర్‌వారి తరఫున ఏమైనా సాక్ష్యాధారాలు చూపే ప్రయత్నం చేయగలరు. కోర్ట్ ఈజ్ ఎడ్జర్న్డ్." జడ్జి లంచ్ బ్రేక్‌కి వెళ్లిపోయింది.

శృతి దిగులుగా, నిస్సహాయంగా తన లాయరు వంక చూసింది. "ఏం చేద్దాం సార్? సాక్ష్యమెక్కడనుంచి తేవాలి? సాక్ష్యం చూపించకపోతే కేసు కొట్టేస్తారా?" దిగులుగా అంది.

ఇవన్నీ అలవాటయిన ప్రాసిక్యూటర్ "చూద్దాం! జడ్జిమెంట్‌కి ఇంకా టైముంది. ఆలోచిస్తా" అంటూ లంచ్‌కి వెళ్లిపోయాడు.

❖ ❖ ❖

జడ్జి ఛాంబర్‌లో లంచ్ చేస్తుండగా బెదురుగా చూస్తూ లోపలికి వచ్చిన శృతిని చూసి "ఇక్కడేం చేస్తున్నావు? లోపలికి ఎలా వచ్చావు? ఏం కావాలి నీకు?" దురుసుగానే అంది.

"మేడమ్, నేను నిజమే చెప్తున్నాను మేడమ్. ఆ రోజు వాళ్లిద్దరూ నా మీద బలప్రయోగం చేయబోయారు. అదృష్టం బాగుండి, ఆ క్షణంలో తెలివిగా వాళ్లని పక్కదారి పట్టించి తీసుకెళ్లాను. దేవుడి సాక్ష్యంగా నిజం చెప్తున్నా. నన్ను నమ్మండి" అమాయకంగా అంది.

"నీవిలా నా దగ్గరకి వచ్చి మాట్లాడకూడదు. ఏం చెప్పాలన్నా కోర్టులో చెప్పాలి. ఇలా రావడం, నాతో మాట్లాడటం నీ కేసుకి మైనస్ పాయింట్ అవగలదు. వెంటనే వెళ్లు, అసలు నిన్ను లోపలికి ఎవరు రానిచ్చారు?" కోపంగా అంది జడ్జి.

లంచ్ తరువాత కేసు మళ్లీ మొదలయింది. ఇరువురి క్రాస్ ఎగ్జామిన్‌లు, లాయర్ వాదనలు పూర్తయ్యాయి.

"ప్రాసిక్యూషన్ తగిన సాక్ష్యాధారాలు చూపలేకపోవడం వల్ల, కేవలం వాది నోటి మాట సాక్ష్యం తప్ప, వేరే ఆధారాలు ప్రతివాదులని దోషులుగా ఈ కేసులో చూపించలేకపోయినందువల్ల, నేరం జరగలేదు, కేవలం నేర ప్రయత్నం జరిగినందువల్ల రాజు, వెంకట్‌లకి కోర్టు మొదటి తప్పుగా వారికి తీవ్రమైన

వార్నింగ్‌గా అభ్యంతరం తెలుపుతూ, మొదటి తప్పుకి క్షమించి కోర్టు కేసు కొట్టివేయడం జరిగింది. కానీ, న్యాయస్థానం వారి చర్యని అభ్యంతరకరమైన చర్యగా పరిగణిస్తూ... వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ... ఒక జడ్జిగా న్యాయస్థానంలో కూర్చున్న ఒక స్త్రీగా ఇలాంటి యువతకి ఒక విన్నపం. మీలాగా బతుకుతెరువుకి ఇల్లు వదిలి బయటకు వచ్చే ఆడపిల్లలని వారి బతుకు బతకనీయండి. వారిని గౌరవించడం నేర్చుకోండి. వారు తలెత్తుకు ధైర్యంగా బతికే పరిస్థితులు కల్పించండి. మీరు ఆవేశంలో, అనాలోచితంగా చేసే కొన్ని దుష్కృత్యాలు ఆడపిల్లల జీవితాలని నాశనం చేస్తాయి. మీ తోటి సోదరికి ఇదే జరిగితే మీరు ఎలా బాధపడ్తారన్నది ఒక్క నిమిషం ఆలోచిస్తే భవిష్యత్తులో ఇలాంటి పనులు చేసే ముందు క్షణం ఆలోచించండి. ఇది కోర్టు తరఫున ఈనాటి యువతకి ఒక విన్నపం అనుకోండి, హెచ్చరిక అనుకోండి." జడ్జి కేసు మూసేసి లేచి నిల్చుంది. రాజు, వెంకట్‌లు తలలు దించుకున్నారు. శృతి నిస్పృహగా, నిరాశగా బోను నుంచి దిగింది.

❖ ❖ ❖

"మేడమ్, నేనిలా రావడం తప్పే. నేను ఒక జడ్జిగారింటికి రాలేదు మేడమ్! మీలాంటి ఉన్నతస్థానంలో వుండి, న్యాయాన్యాయాలు విచారించే అధికారం చేతిలో ఉండి కూడా, అబద్ధాన్ని, అన్యాయాల్ని ప్రోత్సహించే తీర్పు ఇవ్వడం నిజంగా నాకు చాలా మనస్తాపం కల్గించింది. అలాంటి పరిస్థితుల్లో చిక్కుకున్న స్త్రీలు సాక్ష్యాలు, ఆధారాలు ఎలా చూపిస్తారు? అందరూ చూస్తుండగా ఇలాంటి పనులు చేస్తారా ఎవరన్నా? ఆ పరిస్థితిలో సాక్ష్యం చెప్పడానికి ఎవరుంటారు? మేడమ్! ఏ ఆడపిల్లా అబద్ధంగా తనమీద అత్యాచారం జరిగిందనో, జరగబోయిందనో పోలీసు కంప్లైంట్ ఇస్తుందా? ఒక స్త్రీ అలా కంప్లైంట్ ఇచ్చిందంటే అప్పటికే అవమానం సహించి, తలెత్తుకోలేని స్థితిలో ఉండి కూడా ధైర్యంగా నిలబడిందంటే, తనలా కొందరమ్మాయిలకయినా ధైర్యం ఇచ్చి, ఇలాంటి సంఘటన జరిగినపుడు దోషులను పట్టివ్వడం మీ కర్తవ్యం అని చెప్పడానికే!"


"చూడమ్మా శృతీ! నీ ఆవేశం, ఆవేదన నాకర్థం అయింది. నాకున్న పరిధిలో న్యాయస్థానంలో కూర్చున్నప్పుడు కొన్ని నిబంధనలు, న్యాయసూత్రాలు తప్పక పాటించాలి. సాక్ష్యాధారాలు చూపలేని కేసులకి సరియైన తీర్పు వెలువడదు. మన న్యాయదేవత కళ్లకు గంతలు కట్టుకుంది. కళ్లే కాదు చెవులు కూడా మూసుకుంది. సాక్ష్యం లేనప్పుడు ఒక స్త్రీగా నేను నిన్ను నమ్ముతాను. నీవు చెప్పింది నిజమని నాకు తెలుసు. కానీ, నా పరిధిలో న్యాయసూత్రాలు చట్రంలో నేనూ బందీనే. చూడమ్మా, ఇప్పుడున్న పరిస్థితుల్లో మన న్యాయసూత్రాలు, చట్టాలు తిరగరాస్తే తప్ప 'దుష్టశిక్షణ' జరగడం కష్టం. 'శిష్టరక్షణ' 'దుష్టశిక్షణ' అర్థాలు మారిపోయి 'దుష్టరక్షణ' జరిగిపోతోంది. మనం అందరం పోరాడాల్సింది మన చట్టాలు సవరించి న్యాయసూత్రాలు తిరగరాసి స్త్రీకి రక్షణ కల్పించే అంశాలు చేర్చాల్సి వుంటుంది. అంతవరకూ న్యాయస్థానాలని తప్పు పడితే ఫలితం వుండదు. అలాంటి మంచిరోజు రావాలని ఓ స్త్రీగా నేనూ కోరుకుంటున్నాను" శృతి భుజం తట్టి ఓదార్పుగా అంది జడ్జి జయలక్ష్మి.

('వంశీ' రచయిత్రుల కొత్త కథలు, ప్రచురణ - ఆగస్టు 2017)

❖❖❖❖❖

# సంగీత నాదామృతం

డా. పద్మ మల్లెల, సిడ్నీ



ఇప్పటి వరకూ మనం జనకరాగాల లక్ష్యలక్షణాలనూ, వాటి విభజన మరియూ కటపయాది సంఖ్య, 72 మేళకర్త రాగాల పథకం గురించి వివరంగా తెలుసుకున్నాం కదా! ఇక 'రాగాపై అనంతానాం'
అంటే రాగాలు అనంతాలు అనే నానుడికి ఆధారమైన జన్యరాగాల యొక్క వివరాలు, వాటి విభజన గురించి తెలుసుకుందాం. మొదటగా జన్యరాగం అంటే ఏంటో తెలుసుకుందాం. జన్య అంటే పుట్టినది అని కదా అర్ధం కనుక మనం ముందు సంచికలో చర్చించుకున్న జనక లేక మేళకర్త రాగాలనుండి ఉద్భవించిన రాగాలను జన్యరాగాలు అంటా రు. హిందుస్థానీ సంగీతం లో వీటిని పుత్రికా రాగాలు మరియు పుత్ర రాగాలు అంటారు. ఇక ఇప్పుడు ఈ జన్య రాగాలయొక్క విభజన వాటి వివరాలను తెలుసుకుందాం.

జనక రాగాలనుండి జన్యరాగాలు రకరకాల విధానాలలో ఏర్పడతాయి. వీటిలో మొదటగా జనక రాగంలోని ఆరోహణ అవరో హణ లోని 7 స్వరాలలో ఏదో ఒక స్వరాన్ని వర్జించి అంటే వదిలేసి ఏర్పరచబడ్డ రాగాలు. వీటిని వర్జ్య రాగాలు అంటారు. వీటిలో తిరిగి ఉపాంగ రాగాలు, భాషాంగ రాగాలు అని విభజన జరిగింది. ఉపాంగ రాగాలు అంటే ఈ జన్య రాగాలు అవి ఏ మేళకర్త రాగం నుండి ఏర్పడ్డాయో వాటిలోని స్వరస్థానాలను మాత్రమే కలిగి కలిగి ఉంటాయి. ఉదాహరణకు హంసధ్వని రాగం 29 వ మేళకర్త అయిన శంకరాభరణ రాగజన్యం. కనుక ఇప్పుడు హంసధ్వని రాగం ధీర శంకరాభరణ రాగ స్వరస్థానాలయిన షడ్జం, చతుశృతి రిషభం, అంతర గాంధారం, పంచమం, కాకలి నిషాదం కలిగి జనక రాగం లోని శుద్ధ మధ్యమ, చతుశృతి దైవతాలను వర్జింప అనగా వదిలి వేయబడి ఏర్పడి నటు వంటి రాగం. అనగా తన మేళకర్త రాగములోని ఏఏవికృతి భేదములను కలిగి ఉన్నదో ఆ భేదములనే కలిగియుండు జన్య రాగమును ఉపాంగ రాగం అంటారు.

ఇక భాషాంగ రాగమంటే ఏదైనా జన్య రాగం దానియొక్క జనక రాగం లోని వికృతి భేదాలతో పాటు వేరే వికృతి స్వరాలను కూడా

కలిగి ఉంటాయి. ఉదాహరణకు పైన పేర్కొన్న శంకరాభరణ రాగం యొక్క మరియొక జన్య రాగం బిలహరి. ఈరాగంలో దాని జనక రాగంలోని స్వర స్థానాలయిన చతుశృతి రిషభ, అంతరగాంధార, శుద్ధ మధ్యమ, పంచమ, చతుశృతి దైవత, కాకలి నిషాదాలతో పాటు నిషాదం యొక్క వేరొక వికృతి భేదమయిన కైశికి నిషాదం కూడా ఉంది కనుక బిలహరి శంకరాభరణం యొక్క భాషాంగ జన్యరాగంగా పేర్కొనబడుతుంది.

ఇక ఇప్పుడు ఈ వర్జ్య రాగాలయొక్క మరియొక విభజన గురించి తెలుసుకుందాం. ఈ విభజనలో మొదటగా షాడవ రాగాలు అనగా జనక రాగాలయొక్క7 స్వరాలలోని ఒక స్వరం వదిలివేయబడి తమ ఆరోహణ అవరోహణల కేవలం 6 స్వరాలను మాత్రమే కలిగి యుండే రాగాలను షాడవ రాగాలని అంటారు. ఉదాహరణకు శ్రీరంజని రాగం 22 మేళకర్త అయిన ఖరహరప్రియ లోని పంచమం వర్జించబడి దాని మూర్చనలోని 6స్వరములను కలిగి ఉంది కనుక శ్రీ రంజని రాగం చక్కని షాడవ రాగంగా చెప్పుకోవచ్చు. ఇక ఇలాగే తమ ఆరోహణ అవరోహణ లో జనక రాగంలోని 5 స్వరాలను మాత్రమే కలిగి ఉండే రాగాలను ఔడవ రాగాలనిఅంటారు. దీనికి ఉదాహరణ
20 వ మేళకర్త అయిన నఠభైరవి రాగ జన్యమయిన హిందోళ రాగాన్ని చెప్పుకోవచ్చు. ఈ రాగం మేళకర్త రాగంలోని రిషభ గాంధారాలు వర్జిం పబడి సగమదనిస/ సనిదమగస అనే మూర్చనతో ఒక చక్కని ఔడవ రాగం.

ఇక జన్య రాగాలలో ఇంకొక రకం సంపూర్ణ జన్య రాగాలు అనగా ఏ స్వరము వర్జింప బడకుండా ఆరోహణ అవరోహణలో 7 స్వరాలూ కలిగి ఉండి మేళకర్త రాగంలోని స్వరసస్థానాలతో పాటుగా అన్యస్వరములను కలిగి ఉన్న రాగాలను సంపూర్ణ జన్య రాగాలు అని చెప్పబడతాయి. ఉదాహరణకు అతి ప్రసిద్ధజన్య రాగమయిన భైరవి రాగాన్ని తీసుకుంటే ఈరాగం ఆరోహణ అవరో హణ లో 7 స్వరాలూ ఒకే క్రమంలో ఉన్నప్పటికీ దాని అసలయిన స్వర స్థానాలయిన షడ్జ, చతుశ్శృతి రిషభం, సాధారణ గాంధారం, శుద్ధ మధ్యమం, పంచమం, శుద్ధ దైవతం, కైశికి నినాదాలతో పాటు ఆరోహణలోఅన్యస్వరమయిన చతుశ్శృతి దైవతాన్ని కలిగి ఉంది కనుక మేళకర్త రాగ లక్షణమయిన శుద్ధ మూర్చన లేదు కనుక ఈ రాగం జన్య రాగంగా పేర్కొన బడింది.ఇంకా ప్రసిద్ధ రాగా లయిన బేగడ, ద్విజావంతి వంటి రాగాలుకూడా ఈ రకమయిన జన్య రాగాలకు ఉదాహరణ గా చెప్పుకోవచ్చు.

ఇక ఈ జన్య రాగ విభజన చాలా విస్తారమయినది అవటం చేత దీని గురించి తిరిగి వచ్చే సంచికలో చర్చించుకుందాం కనుక ఇప్పుడు మనం ఎప్పుడూ ముచ్చటించు కుంటున్న ఒక త్యాగరాజ కీర్తన ను స్మరించు కుందాం. కళానిధి రాగంలోని 'చిన్న నాడే నా చేయి' అనే కీర్తన గురించి అనుకుందాం. దీని సాహిత్యం:

పల్లవి:

చిన్ననాడే నా చేయి బట్టితివి

అనుపల్లవి:

ఎన్నరాని యూడిగము గైకొని ఎంతో నన్ను పాలనము

సేతునని॥చిన్ననాడే॥

చరణం:

ఇట్టి వేళ విడనాడుదామనియో

ఏలుకొందమనియోచించినావో తెలియ

గుట్టు బ్రోవవే సుగుణ వారినిధి

గొప్పదైవమా త్యాగరాజ నుత॥ చిన్ననాడే॥

ఈ కీర్తన పరిశీలించి చూస్తే సాహిత్య పరమయిన ప్రశ్నార్థకం అనే ప్రక్రియ కొంత వరకూ కనబడుతుంది. అనుపల్లవి లోని సాహిత్యం ఎన్నరాని యూడిగము అనటంలో పుట్టినదాదిగా నీకు అనేక రకాలుగా సేవలను చేస్తున్న నన్ను ఆదుకొని చిన్నప్పటి నుండి నాచేయి బట్టి నడిపించావు అనే అర్థం అవగతమవుతుంది. కానీ చరణం పరికించి చూస్తే ఇట్టివేళ అంటే ఆపద లో ఉన్నవేళ నా చెయ్యి విడిచిపెడదామనుకుంటున్నావేమో అదేమీ కుదరదు అనే తర్జని కనబడుతుంది. ఏలుకుందామని అనే వరుసలలో నన్నేమి చేద్దామ నుకుంటున్నావో అర్థం కావటం లేదు చిన్ననాడే నా చేయి బట్టితివి కనుక నా గుట్టు ఈ క్లిష్ట సమయంలో నువ్వే కాపాడాలి స్వామి అని బతిమాలుకోవటం అవగతమవుతుంది. మొత్తంగా నా బాధ్యత నీదే స్వామీ అనే శరణాగతి కనపడుతుంది. దీనిని మనకి అతి పరిచిత మయిన ఆకటివేళల అలపయిన వేళల అనే అన్నమయ్య కీర్తనలోని సాహిత్యానికి సరిపోలుతుందని నా అభిప్రాయంతో పాఠకులు ఏకీభ విస్తారని ఆశిస్తున్నాను.

త్యాగరాజస్వామి వారి కీర్తన సంగీత విద్వాన్ శ్రీ బాలమురళికృష్ణగారి గళంలో ఈ లింకు ద్వారా విని ఆనందించండి.https://www.youtube.com/watch?v=HwcO2sLR1Rg

చివరిగా పాఠకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. గత ఏడాదిగా ఈవ్యాస పరంపరను ఆదరిస్తున్న సిడ్నీ తెలుగు సమాఖ్య వారికి ధన్యవాదములు. నూతన సంవత్సరంలో మరిన్ని సంగీత పరమయిన విషయాలను ముచ్చటించుకుందాం. ఇప్పటికి సెలవు. ఇంకా పాఠకులకు ఒక మనవి ఇప్పటివరకు రాసిన వ్యాసా లలో ఏమయినా సందేహాలు ఉన్నఎడల తప్పక సంప్రదించగలరు.

ఈ ఇ- పత్రిక సంపాదకురాలు శ్రీమతి విజయ గొల్లపూడి గారికి మీ సందేహాలు తెలియ పరిస్తే వచ్చే సంచికలో వాటికి సమాధానాలు వ్రాసే ప్రయత్నం చేస్తాను. ధన్యవాదములు.









08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android** | **iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 – 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్ధికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖


**Venkat Kantipudi,** B.Com, MPA, FIPA, FTIA



**HOME LOANS**
**INVESTMENT & SMSF LOANS**
**TAX RETURNS & ACCOUNTING**

**Mortagage Broker & Tax Agent**
**Suite 11/55 Phillip St, Parramatta, NSW**
**Phone: 02 9633 2536 Mob: 0421 374 365**
**Email: venkat@associatedaccounting.com.au**





❖❖❖❖❖


SoftLabs®
Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT : SREENI PILLAMARRI P: 0410 756 040 | E :BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

# గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో



దుక్కుల్ దుక్కుల్ దున్నారంట.

ఏమి దుక్కుల్ దున్నారంట

రాజావారి తోటలో జామదుక్కుల్ దున్నారంట

ఔనాటె అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో.......

విత్తనం విత్తనం వేశారంట ఏమి విత్తనం వేశారంట

రాజావారి తోటలో జామవిత్తనం వేశారంట

ఔనాటె అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో....

మొలకా మొలకా వచ్చిందంట ఏమి మొలకా వచ్చిందంట

రాజావారి తోటలో జామ మొలకా వచ్చిందంట

ఔనాటె అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

......గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో....

ఆకు ఆకు వేసిందంట ఏమి ఆకు  వేసిందంట

రాజావారి తోటలో జామా ఆకు వేసిందంట

ఔనాటె అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

......గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో...

మొగ్గ మొగ్గ తొడిగిందంట ఏమి మొగ్గ తొడిగిందంట

రాజావారిలో జామ మొగ్గ తొడిగిందంట

ఔనాటె అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో.......

పువ్వు పువ్వు పూసిందంట

ఏమి పువ్వు పూసిందంట

రాజావారి తోటలో జామ పువ్వా పూసిందంట

ఔనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో.......

పిందె పిందె వేసిందంట ఏమి పిందె వేసిందంట. రాజా వారి తోటలో జామ పిందె వేసిందంట

ఔనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో.......

కాయ కాయ కాసిందంట ఏమి కాయ కాసిందంట. తాజా తోటలో జసమకాయ కాసిందంట

ఔనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో.......

పండు పండు పండిందంట

ఏమి పండు పండిందంట రాజావారి తోటలో జామపండు పండిందంట

ఔనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో.......

పండు పండు పెట్టారమ్మా

నైవేద్యానికి పెట్టారమ్మా

గొబ్బిగౌరికి జామపండు నైవేద్యంగా పెట్టారమ్మా

ఔనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో......

పండు పండు తిన్నారంట

ఏమి పండు తిన్నారంట

రాజావారి తోటలో జామపండు తిన్నారంట


ఔనాటి అక్కల్లారా చంద్రగిరి భామల్లారా భామలగిరి  గొబ్బిళ్ళో

....గొబ్బియళ్ళో...గొబ్బియళ్ళో......



❖❖❖❖❖

స్వామి వివేకానంద




**స్వామీ వివేకానంద జనవరి 1863 జనవరి 12 వ తేదీన జన్మించారు. వారి అసలు పేరు నరేంద్ర నాథ్ దత్తా. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినం జనవరి 12వ తేదీని. 1984వ సంవత్సరం నుంచి భారత ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా పాటిస్తోంది. 1863లో కోల్‌కతాలో జన్మించిన నరేంద్రనాథ్, తదనంతర కాలంలో స్వామి వివేకానందుడిగా ప్రసిద్ధి చెందారు. వివేకానందుడి ప్రస్తావన ఎక్కడ వచ్చినా 1893 సెప్టెంబర్ 11వ తేదీన చికాగో వేదికగా జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో ఆయన చేసిన ప్రసంగం ప్రస్తావన తప్పకుండా వస్తుంది. ఈ ప్రసంగం భారత ప్రతిష్టను ప్రపంచానికి పరిచయం చేసింది.**

వివేకానందుడి ఆ ప్రసంగంలోని ముఖ్యాంశాలు: **అమెరికా సోదరులు, సోదరీమణులారా.. నన్ను ఆహ్వానించడంలో మీరు ప్రదర్శించిన ఆత్మీయతతో నా హృదయం నిండిపోయింది. ప్రపంచంలోని అత్యంత పురాతన సంస్కృతికి నెలవు, అన్ని ధర్మాలకూ జనని అయిన భారతదేశం తరఫున నేను మీకు ధన్యవాదాలు చెబుతున్నాను. అన్ని కులమతాలకు చెందిన కోట్లాది మంది భారతీయుల తరపున మీకు కృతజ్ఞతలు.**

**మతసహనం అన్న భావన తూర్పు దేశాల నుంచి వచ్చిందని ఈ సదస్సులో వెల్లడించిన కొందరు వక్తలకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.**

**మతసహనం, అన్ని మతాల పట్ల సమాన ఆదరణలాంటి లక్షణాలను ప్రపంచానికి చాటి చెప్పిన మతం నుంచి వచ్చినందుకు నేను గర్వపడుతున్నాను. మేం కేవలం మతసహనాన్ని నమ్మడమే కాకుండా, అన్ని ధర్మాలను నిజ రూపంలో స్వీకరిస్తాం.**

**నేను అన్ని మతాలకు, అణగారిన ప్రజలందరికీ ఆశ్రయం ఇచ్చిన దేశానికి చెందిన వాడినైనందుకు గర్వపడుతున్నాను.**

**రోమన్ నిరంకుశ పాలకులు ఇజ్రాయిలీయుల పవిత్ర స్థలాలను ధ్వంసం చేసినప్పుడు, ఇజ్రాయిలీ వాసులు దక్షిణ భారతదేశంలో తలదాచుకున్నపుడు వారిని మా హృదయాలకు హత్తుకున్నాం.**


**పార్సీ మతం వారికి ఆశ్రయం ఇచ్చిన మతానికి చెందిన వాడినైనందుకు నేను గర్విస్తున్నాను. మేం ఇప్పటికీ వారికి సహాయం చేస్తున్నాము.**

ఈ సందర్భంగా నేను చిన్ననాటి నుంచి వింటున్న, అనేక లక్షల ప్రజలు ఇప్పటికీ చెప్పే మాటలను చెప్పాలనుకుంటున్నాను: "నదులు ఎలాగైతే వివిధ ప్రాంతాలలో పుట్టి, వివిధ భూభాగాల గుండా ప్రవహించి, చివరకు సముద్రంలో కలుస్తాయో... అలాగే మనిషి తనకు నచ్చిన దారిని ఎన్నుకుంటాడు. చూడడానికి ఈ దారులన్నీ వేరైనా, అవన్నీ కూడా దేవుణ్నే చేరుకుంటాయి."

ఇక్కడ జరుగుతున్న ఈ మత సమ్మేళనం అత్యంత పవిత్రమైన సంగమం. గీతలో చెప్పిన, "నా దగ్గరకు వచ్చిన దేన్నైనా, అది ఎలాంటిదైనా, నేను దానిని స్వీకరిస్తాను. మనుషులు వేర్వేరు దారులను ఎంచుకుంటారు, కష్టాలను ఎదుర్కొంటారు. కానీ, చివరకు నన్ను చేరుకుంటారు" అన్న వాక్యాలు దీనికి నిదర్శనం.

మతతత్వం, మూఢ భక్తి, దాని పర్యవసానాలు ఈ అందమైన భూమిని పట్టి పీడిస్తున్నాయి. అవి సృష్టించిన హింసతో ఈ భూమిపై ఉన్న మట్టి ఎర్రబడింది. వాటి కారణంగా ఎన్నో నాగరికతలు నాశనమయ్యాయి, ఎన్నో దేశాలు నామరూపాలు లేకుండా పోయాయి.

ఆ భయానకమైన మతతత్వం, మూఢభక్తి లేనట్లయితే మానవ సమాజం ఇంతకన్నా మెరుగైన స్థితిలో ఉండేది. ఈ సర్వమత సమ్మేళనం - అది కరవాలం ద్వారా కావచ్చు, కలం ద్వారా కావచ్చు - అన్ని రకాల మూఢభక్తిని, పిడివాదాన్ని, హింసను దూరం చేస్తుందని విశ్వసిస్తున్నాను.




❖❖❖❖❖

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం: జరిగిన కథ

సంగీత దర్శకత్వం - ఘంటసాల

రచన: సి. నారాయణ రెడ్డి

పాడినవారు: శ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు

భలే మంచి రోజు పసందైన రోజు వసంతాలు పూచే నేటి రోజు

ఆఆఆఆ వసంతాలు పూచే నేటి రోజు

భలే మంచి రోజు పసందైన రోజు వసంతాలు పూచే నేటి రోజు

ఆఆఆఆయ్ వసంతాలు పూచే నేటి రోజు

గుండెలోని కోరికలన్నీ గువ్వలుగా ఎగిసిన రోజు

గువ్వలైన ఆ కోరికలే గూటిలోన చేరిన రోజు

గుండెలోని కోరికలన్నీ గువ్వలుగా ఎగిసిన రోజు

గువ్వలైన ఆ కోరికలే గూటిలోన చేరిన రోజు

నింగిలోని అందాలన్ని ముంగిటిలోనె నిలిచిన రోజూ

భలే మంచి రోజు పసందైన రోజు వసంతాలు పూచే నేటి రోజు

ఆఆఆఆ వసంతాలు పూచే నేటి రోజు

చందమామ అందిన రోజు బృందావని నవ్విన రోజు

తొలివలపులు చిలికిన రోజు కులదైవం పలికిన రోజు

చందమామ అందిన రోజు బృందావని నవ్విన రోజు

తొలివలపులు చిలికిన రోజు కులదైవం పలికిన రోజు

కన్నతల్లి ఆశలన్ని సన్నజాజులై విరిసిన రోజూ

భలే మంచి రోజు పసందైన రోజూ వసంతాలు పూచే నేటి రోజు

ఆఆఆఆ వసంతాలు పూచే నేటి రోజు

ఆ... హోహోహోహహో...

ఆ... హోహోహోహహో...

ఆ... హోహోహోహహో...

ఆ... హోహోహోహహో...

https://www.youtube.com/watch?v=LglYsaR6MLU

❖❖❖❖❖

# తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School

**We provide:**

- Caring teachers
- Personal attention
- Attractive learning activities
- Outcomes based teaching

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2020 starting on Sun, 2-Feb-2020.

**Our Schools:**

- Strathfield South PS
- Hambledon PS (Quakers Hill)
- Darcy Rd PS (Wentworthville)
- Eastwood PS
- Beaumont Hills PS (Kellyville)

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

**INDAUS IMMIGRATION**

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

**What we do for Students**

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com


SIRI SAMPADA'S
TELUGU VOICE OF AUSTRALIA
WHY INVEST WITH US ?
Duplex villas starting at just ₹34.99lakhs
Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44
Assured monthly returns Upto ₹15000 a month
THE WHITE VILLAS
JADCHERLA
+91 98854 54012 - +91 9908502222
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
www.sirisampada.com
In Association With
Telugu Association Sydney



## బాలవాహిని

**పొడుపు కథలు**

**అడవిలో పుట్టింది**

**అడవిలో పెరిగింది**

**మా ఇంటికొచ్చింది**

**తైతక్కలాడింది**

**కవ్వం**

**తోకలేని పిట్ట**

**తొంభై ఆమడలు పోతుంది**

**జాబు, పోస్ట్, ఉత్తరం**

❖❖❖❖❖




Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

# మా కళ్ళతో చూడు

**శ్రీ ఆలూరి పార్థసారథి, చెన్నై/సిడ్నీ**

ఎలిజిబుల్ బేచిలర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రణయ్ తీరుబాటుగా కూర్చొని ఒక్కొక్క ఎస్.ఎమ్.ఎస్. డెలిట్ చేస్తున్నాడు.

"ఒంటరితనంతో బాధపడుతున్నారా? ఈ సమయంలో మీ మనసులోని బాధనీ భావాల్నీ పంచుకోడానికి ఒక స్నేహితురాలుంటే ఎంత బాగుణ్ణు అనుకుంటున్నారా? అయితే ఆలస్యం ఎందుకు? ఇప్పుడే ... (నెంబరు)కి ఫోన్ చెయ్యండి."

'ఇప్పటికి ఈ ఎస్.ఎమ్.ఎస్. రావడం ఎన్నోసా?' అనుకుంటూ డెలిట్ చే సేశాడు.

ఇంతలో 'క్లింగ్' అంటూ మరో కొత్త ఎస్.ఎమ్.ఎస్. వచ్చింది.

'మీయింట్లో మీక్కావలసిన పని డైలీ, అవర్‌లీ బేసిస్‌లో చెయ్యటానికి స్మార్ట్ అబ్బాయిలు లేదా అమ్మాయిలూ కావాలా? ఏ వేళలోనైనా మీకు సేవ చే సే అవకాశం మాకొక్క సారి ఇవ్వండి. మళ్ళీ మళ్ళీ మా సేవలు కావాలని మీరు కోరుకునేలా చేస్తాం. మా ఫోన్ నెంబరు ...' డెలిట్ చేయ్యబోతూ, -'ఇది ఇందాక డెలిట్ చేసిన యాడ్‌లో నెంబరులా ఉంది! రెండింటిలోను ఒకటే నెంబరా? ఏమిటి కథ!' అని ఆగాడు.

'ఒకసారి ఫోన్ చేసి కనుక్కుంటే పోలా!' అని కుతూహలాన్ని అణచుకోలేక ఫోన్ చేశాడు.

అవతల్నుంచి, మృదువుగా "హలో" అని ఒక యువతి కంఠస్వరం వినిపించింది. ఉచ్చారణ బట్టి ఆమె ఎవరో కానీ, హైలీ ఎడ్యుకేటెడ్ అనిపించింది. ఇంకా ఆమె మాట్లాడితే వినాలనిపించింది.

ప్రణయ్ ఆమెతో వినయంగా 'మేమ్! మీరు ఏయే సేవలు అవర్‌లీ బేసిస్‌లో అందించగలరు...?'

ఇంకా ప్రణయ్ ఎంక్వైరీ పూర్తి కానేలేదు. చెంపదెబ్బ కొట్టినట్టు అట్నుంచి ఫెడేల్‌మని

'యూ స్కౌండ్రల్! హౌ డేర్ యూ! పింప్ ననుకుంటున్నావురా నన్ను! బా...' అని చెవులదిరిపోయేలా ఆవేశంగా ఆమె అనబోతున్న మాటలు ఆపైన వినటానికి సాహసించలేకపోయాడు. అది స్వచ్ఛమైన సంస్కృతమో, తెలుగో, ఇంగ్లీషో తెలుసుకోకుండానే లైన్ కట్ చేశాడు. ఫోన్ చేసినందుకు సిగ్గుపడ్డాడు. తిరిగి, 'తనెందుకు అవమానం ఫీల్ అవాలి? యాడ్ ఇచ్చారు, తను ఫోన్ చేశాడు. తప్పేముంది?' అని సమర్థించుకున్నాడు. అయినా మనసుకి ఊరట కలగలేదు. ఆమె వైపునుంచి ఆలోచించాడు. ... అంతే! మళ్ళీ ఫోన్ చెయ్యాలనుకున్నాడు. కానీ వెంటనే కాదు. కొంత విరామం తరువాత.

--: ooOoo :--

కామేశం, తన స్నేహితుడు జగన్నాధం నెల్లాళ్ళ క్రితం అందించిన సమాచారం గురించే ఆలోచిస్తున్నాడు.

'ఎంతో అమాయకంగా, సున్నితంగా పేరుకు తగ్గట్టు వుండే నా కూతురు ముగ్ధ ఎవరితోనో ప్రేమలో పడిందనీ, ఆ కుర్రాడితో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతోందని జాగ్రత్తపడమని' హెచ్చరించాడు. అది వినంగానే కాళ్ళ కింద నేల కదిలి పోయినట్టనిపించింది. నా పెంపకం మీద నాకే నమ్మకం పోయింది. సర్వ స్వతంత్రంగా పెరగనిచ్చినందుకు బాగా చేసింది. కా అంటే కా, కీ అంటే కీ అని కోరినట్లల్లా నేనాడినందుకు బుద్ధొచ్చేలా చేసింది. జగన్నాధం, అతడి కూతుర్ని పెంచినట్టు స్ట్రిక్టుగా కట్టుదిట్టాలతో పెంచాల్సింది, నేను. ఇప్పుడు చింతించి ఏం లాభం! ఇంక రెండేళ్ళాగితే ముగ్ధ గ్రాడ్యుయేషన్ అయిపోతుంది. అప్పుడు తగిన వరుణ్ణి చూసి పెళ్లి చెయ్యొచ్చనుకున్నాను. ఈ లోపలే బరితెగించితే! గుమ్మం దాటే స్తే!... ఇంత గ్రంథం నడుపుతోందని సమయానికి తెలిసింది కాబట్టి సరిపోయింది. ముగ్ధ మొబయిల్లో వాడిచ్చిన మెసేజులు, ఈమె ఇచ్చిన సంకేతాలు అన్నీ చూడగలిగాను. చాలా దూరమే వెళ్లిందని తెలుసుకున్నాను. ఆ కుర్రాడి వివరాలన్నీ తెలుసుకోగలిగాను. కానీ అవన్నీ ఇప్పుడు తెలిసి మాత్రం ఏం ప్రయోజనం? ఇప్పుడేం చేయగలను?...

చివరికి కామేశం ఒక నిర్ణయానికి వచ్చాడు. కూతురు, ఇంటికి రాగానే అది అమలు పరుద్దామనుకున్నాడు.

--: ooOoo :--

'హలో' అని ఫోన్లో అట్నుంచి మృదుమధురమైన కంఠస్వరం వినిపించగానే, ప్రణయ్ ఆమెని ఇంప్రెస్ చెయ్యడానికి ఇంగ్లీష్‌లో 'నమస్తే! నా పేరు ప్రణయ్, ఇంటెలిజన్స్‌లో పనిచేస్తున్నాను ప్లీజ్ పూర్తిగా వినండి నన్నపార్థం చేసుకోకండి. రకరకాల యాడ్స్‌లో మీ నెంబరే వస్తుంటే, సంగతేంటో తెలుసుకుందామని కాల్ చేశాను. అంతకంటే మరేం లేదు. నాలాగే చాలామంది ఫోన్ చేసి బాధపెట్టి ఉంటారు. ఐ యాం సారీ!' అని సంజాయిషీ ఇచ్చాడు.

ఆమె 'ఇట్సాల్ రైట్! నేనర్థం చేసుకోగలను' అంటూ ముగించబోయింది.

వెంటనే ప్రణయ్, 'ఏ చెత్త వెధవో ఏ రైల్వే స్టేషన్ లోనో, బస్టాండ్ లోనో, ఎక్కడో అసభ్యంగా మీ మొబయిల్ నెంబరు రాసివుంటాడు. దాని పర్యవసానం అయివుంటుందిది. పోలీసు కంప్లయింటివ్వలేకపోయారా?' అన్నాడు.

'ఇచ్చాను. చూస్తామన్నారు. అదీకాక టెలికాం వాళ్ళకి, నా మొబయిల్ నెంబరు మార్చమని అప్లికేషనిచ్చాను. రేపటికల్లా కొత్త నెంబరు వస్తుంది.' అని చెప్పింది.

'ప్రణయ్ అసంకల్పితంగా మీ పేరు? ఎక్కడ పనిచేస్తున్నారు?' అని అడిగేశాడు. వెనువెంటనే అతడికర్థమయింది. ఆమెతో మాటలు కొనసాగించాలని తన మనసుకి అనిపిస్తోంది. వీలైతే ఆమెతో స్నేహం చెయ్యాలని ఆతృతగా వుంది.

సడన్‌గా ఆమె, 'ఇంటెలిజెన్స్ వాళ్లు కదా, ఆమాత్రం కనుక్కోలేరా ప్రణయ్‌గారూ?' అంది, ఉడికిస్తూ.

'నేనేం ఇంటెలిజెన్స్ కానండీ బాబూ, ఇన్నోసెంట్‌ని! అలా అంటే మీరు వింటారని అబద్ధం చెప్పాను.' అని నిజాయితీగా చె ప్పేశాడు.

ఆమె, 'తెలుసు! అప్పుడే గ్రహించాను' అంది.

ప్రణయ్, 'ఎలా!' అడిగాడు ఆశ్చర్యపోతూ.

'ఇంటెలిజెంట్సెప్పుడూ మేం ఇంటెలిజెంట్సుమని డప్పు వేసుకోరు' అని ఫోన్ కట్ చేసింది చిలిపిగా నవ్వుకుంటూ.

ప్రణయ్ నీరు కారిపోయాడు. ఆమె పేరు, ఎడ్రస్ తెలుసుకోవాలనిపించింది. వెంటనే లాప్‌టాప్ తీశాడు. నెట్ కనెక్ట్ చేశాడు. కావలసిన టెలిఫోన్ డైరెక్టరీ ఎంక్వయిరీ సైట్ తెరిచాడు. ఆమె మొబయిల్ నెంబరు వేసి ఎంక్వయిరీ పూర్తి చేశాడు. క్షణం ఆలస్యం చెయ్యకుండా వివరాలు కనిపించాయి.

--: ooOoo :--

ముగ్ధ ఇంట్లోకి అడుగుపెడుతూనే, కామేశం గంభీరంగా, 'వచ్చావా! నీకోసమే చూస్తున్నాను. పద త్వరగా వెళ్ళాలి, బ్యాగులో బట్టలు సర్దుకో!' అన్నాడు.

'ఏమైంది నాన్నా! ఎందుకలా ఉన్నారు!' అంది అయోమయంగా.

కామేశం ముక్తసరిగా, 'ముందు నువ్వు ప్రయాణానికి తయారవు' అన్నాడు.

ముగ్ధ కాసేపటిలో తయారయి, చేతిలో ఎయిర్ బ్యాగుతో వచ్చింది. 'నీ బ్యాగేది?' అని ప్రశ్నించింది.

కామేశం గంభీరంగా 'నువ్వొక్కర్తివే వెళ్తున్నావు!' అని బయటకి అడుగులు వేశాడు. తండ్రి వాలకం చూసి, ఆమెకి జీవితంలో మొట్టమొదటిసారి భయం వేసింది! మారు మాటాడకుండా అతడి వెనకే నడిచింది. కామేశం స్కూటరు తీశాడు. ఆమె, తండ్రి వెనక సీటుపై కూర్చుంది.

కామేశం ఊరు చివర ఏటి ఒడ్డున స్కూటరు ఆపాడు. అప్పటికే పక్షులన్నీ గూటికి చేరిపోయాయి. అక్కడ పిట్టమనిషి లేడు. కామేశం గబగబ ఏటి వరకు నడచి మౌనంగా నిలబడిపోయాడు. తండ్రి వెనకే ముగ్ధ బ్యాగుతో అడుగులు వేసింది. ఆమె కళ్ళకి ఏటికావలి వైపు ఇప్పుడిప్పుడే వెలసిన కొత్త కోలనీ కనిపించి గుండె పీచుపీచుమంది. నాన్న నన్నిక్కడికెందుకు తెచ్చాడా అని అనుకునేసరికి మనసేదో కీడు శంకించింది. తల దించుకుంది. ఆ కొత్త ఇళ్ళ కాంతులు ఏట్లో ప్రతిబింబించి

కెరటాలపై తేలిపోతూ ఎటో కొట్టుకుపోతున్న భ్రమని కలిగించాయి ఆమె కళ్ళకి.

అంతలోనే కామేశం హఠాత్తుగా ఆమె గుండెలదిరిపోయేలా, 'నీ బోయ్‌ఫ్రెండుకి ఫోన్ చెయ్యి' అన్నాడు.

ఆమె చేతిలోని మొబయిల్ ఇసుకపై జారిపోయింది. అవాక్కయిపోయింది. బుజ్జి స్తబ్దుగా అయిపోయింది.

అచేతనంగా నిలబడిపోయిన ముగ్ధని చూసి తండ్రి కామేశం జాలిపడలేదు.

వ్యంగ్యంగా, 'ఏం నన్ను లైను కలపమన్నావా?' అని తన జేబులోని మొబయిల్ తియ్యబోయాడు.

ఆమె 'నాన్నా!' అని ఆశ్చర్యం, అనుమానం, అవమానం, బాధ అన్నీ మిళితమైన స్వరంతో అంది.

కామేశం కరిగిపోలేదు. కఠినంగా, 'ఊఁ! తియ్యి నీ మొబయిల్! చెయ్యి ఫోను! నేను మా ఇల్లు వదిలి వచ్చేశాను. ఇక నీతోనే నా జీవితం! ఇవతలి ఒడ్డునున్నాను. వెంటనే నువ్వొచ్చి మీ ఇంటికి కొత్త కోలనీకి తీసుకెళ్ళు. ఒడ్డు దాటించు. లేకపోతే నాకీ ఏరే గతి! అని చెప్పు. ఊఁ!' అని గర్జించాడు.

ఆమె, తండ్రినేమీ అనలేకపోయింది వణుకుతున్న చేతులతో సెల్ తీసింది. కొత్త కోలనీ వైపు చూసింది. 'నాన్నా!' అంది దీనంగా. తండ్రిలో చలనం లేదు. మనసు చిక్కబట్టుకుంది. కాల్ చేసింది. అట్నుంచి 'ముగ్ధా!' అని వినపడగానే, ఆవేశంగా, 'నేను మనం కలిసే జాగాలో ఏటి ఒడ్డున వున్నాను. మా ఇంట్లోంచి వచ్చేశాను. మీ ఇంటికి తీసుకెళ్ళు. నీ కోసం అరగంట చూస్తాను. వచ్చావా సరి! లేదా, ఇక్కడే ఈ ఏట్లోనే మునిగి ఛస్తాను. నాన్న దగ్గరకి వెళ్ళను. ఆలోచించుకో!' అని లైన్ కట్ చేసింది.

అప్పటికే చీకట్లు ముసురుకున్నాయి. తండ్రి ఆకారం తప్ప ఇంకేం తెలియట్లేదు.

చీకట్లో ఒకరికెదురుగా ఒకరు. ఎవరి ఆందోళనలో వారు. క్షణాలు యుగాల్లా గడుస్తున్నాయి. ఆ నిశ్శబ్ద నిశీధిలో కీచురాళ్ళ రొదలు, మండ్రగబ్బల సొదలు చెవులు హోరెత్తించేస్తున్నాయి. నిశ్చలంగా అలా ఎన్ని యుగాలు గడిచాయో గాని, తుళ్ళిపడేలా ముగ్ధ మొబయిల్ మోగింది. ముగ్ధ గొంతు పెగుల్చుకుని 'హలో' అంది.

'ముగ్ధా! నేను చాలా ఆలోచించాను. స్తిమితంగా విను.

నువ్వలా వున్న పళాన వచ్చేస్తే నేనేం చెయ్యాలి? కొంచెం ఆలోచించు. రెండేళ్ళు ఆగావంటే మన చదువులు పూర్తవుతాయి.  నువ్వూ నేనూ ఇద్దరం కలిసి సంపాదిస్తే గాని మనకి రోజులు గడవ్వు. నువ్వొస్తాననంగానే నిన్ను ఆనందంగా ఆహ్వానించెయ్యటానికి ఇది సినిమా కాదు. జీవితం!

నీకేంటి, ఈరోజైనా, రేపైనా నువ్వు ఆ ఇల్లు వదలాల్సిందానివే! అందుచేత నువ్వు కావాలనుకునేవాడి కోసం, కొంచెం ముందరే అయినా, అడుగు బయటకి వెయ్యడంలో తప్పేం లేదు. మీ వాళ్ళ గురించి వాళ్ళ పరువు మర్యాదల గురించి ఆలోచించాల్సిన అగత్యం అంతకన్నా లేదు.

కానీ నాకు అలాక్కాదే! నువ్వొచ్చేది కొత్త కోలనీకి నా ఇంటికి. నాకు, నా ఇల్లు, కుటుంబం పరువు-మర్యాద అవసరం. ఎత్తుకొచ్చి పెళ్ళిచేసుకుంటే, మా కులంలో బంధువుల్లో, అంతా మనల్ని వెలివేసినట్లు చూస్తారు. నేనది సహించలేను. నీకిప్పుడు 18 దాటిపోయాయి కాబట్టి నువ్వు పెళ్లి చేసుకోవడం నేరం కాదు. కానీ నాకు నేరం! నాకు 21 నిండాలి. ఎవరు కేసు పెట్టినా నా గతి జైలు పాలే! అప్పుడు నువ్వేమౌతావు?

ప్రేమ వేరు, పెళ్లి వేరు. అన్ని ప్రేమలు పెళ్ళితోనే ముగియాలని లేదు. నువ్వంటే నాకిష్టం ఐ లవ్ యు! కాని ఎట్ ద సేమ్ టైమ్ నాకు మా అమ్మా నాన్న చెల్లాయిలు అందరూ కావాలి. అందరితో పాటు నువ్వూ కావాలి. కానీ ఇప్పుడు కాదు. సాదరంగా మీ వాళ్ళు నిన్ను నా ఇంటికి సాగనంపినప్పుడు.

ఇప్పుడు నువ్విలా బలవంతంగా వచ్చేయడానికి సిద్ధపడినా, మా వాళ్ళు ఒప్పుకోరు. మా వాళ్ళనీ, మీ వాళ్ళనీ ఎదిరించి, మనం ఏం చెయ్యగలం? ఎక్కడికెళ్తాం? పోనీ మనిద్దరం ఆ తర్వాత సుఖంగా ఉండగలమా? అయినా ఎట్ వాట్ కాస్ట్! అదంత అవసరమా!

మా చెల్లాయిలకి పెళ్ళిళ్ళు అవుతాయా? మావాళ్లుకాని, మీ వాళ్లు కాని ఆనందంగా ఉండగలరా? ఆలోచించు.

నేను వచ్చేవరకు అక్కడేవుండు. ఏ అఘాయిత్యం చెయ్యకు. నా మీద ఒట్టు!

నే వచ్చేస్తున్నా! వంతెన దాటేశా! గట్టు దిగుతున్నా. రెండు నిముషాల్లో నీ దగ్గరుంటా!'

లైన్ కట్ అయింది.

గట్టు దిగి రెండడుగులు వేశాడో లేదో అక్కడ రెండు ఆకారాలు కనిపించేసరికి గతుక్కుమన్నాడు. వెనుదిరగబోయాడు.

కామేశం గొంతు అధికారికంగా వినపడింది. 'ఆగు! ఇలా రా!' వచ్చాడు. ముగ్గురూ ఒక వలయంలా నిలబడ్డారు.

కామేశం ఆ యువకుణ్ణి ఉద్దేశించి, 'నీ ఆలోచనలు, అభిప్రాయాలు బాగున్నాయి. కానీ ఒక్కటే బాగుండలేదు. ఇన్ని తెలిసినవాడివి, ఇవన్నీ ముందే మా అమ్మాయితో ఎందుకు చర్చించలేదు? ఇలా ఏటి ఒడ్డున, పార్కుల్లోను, సినిమాహాళ్ళల్లోను, ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మీరిద్దరూ తిరిగారే! అప్పుడు ఆలోచించలేదా ఇవన్నీ?

ఆమె కంటే మూడేళ్ళ తరువాత కానీ, నీకు పెళ్లీడు రాదని అప్పుడు తెలీదా? ఈ అమ్మాయి అన్నీ వదులుకుని నువ్వే నా సర్వస్వం అని పిచ్చిదానిలా నిన్ను నమ్ముకుని ఈ ఏటి ఒడ్డుకి వస్తే, ఇప్పుడు నువ్వు చెప్పే మాటలివా? సమయానికి నేను తెలుసుకున్నాను కాబట్టి ఇంకా ప్రాణాలతో ఉంది. లేకపోతే...! అని చిన్న పాజ్ ఇచ్చాడు. తరువాత ఇద్దర్నీ ఉద్దేశించి,

మీకు మీ పేరెంట్స్ లక్ష్యాలతో పని లేదు. మీకంటూ ఒక గమ్యం లేదు. మీ వాళ్ళు మీరు మంచి చదువులు చదువుకోవాలని, సంస్కారవంతులవ్వాలని కాలేజీకి పంపించారు. వాళ్లు ఫీజులు కడుతున్నారు కదా, వెళ్ళాలి కదా అని మీరు మొక్కుబడిగా కాలేజీకి వెళ్తున్నారు. అంతే! మీ పేరెంట్సు ఆశించేది ఒకటి, మీరు సాధించేది ఒకటి! ధ్యాస మళ్ళించి చిల్లర మల్లరగా తిరగడం, ఆపోజిట్ సెక్స్ ఆకర్షణలో పడి అసలు గోలు గోల్ అయిపోవడం. ఇదీ మీరు చే సేది.

అదే మీ ధ్యేయం అయినప్పుడు, ఆ ముక్క ముందరే చెప్పొచ్చుగా! 'అమ్మానాన్నా, నాకిక చదువొద్దు పెళ్లి చేసెయ్యండని.' కనీసం ఈ దండగ, ఈ ఆందోళన ఇవన్నీ తప్పేవిగా. ఉహూఁ చెప్పరు! చెప్తే ఇలా గట్లంట, పుట్టలంట తిరగడం ఎలా వీలవుతుంది! అలా ఎవరితోనో ఒకరితో తిరగడం గొప్ప, ఫేషన్, థ్రిల్, సరదా! అదెలా తీరుతుంది! దాని కోసం ఏ పేరెంట్సు ఏమైపోయినా, ఎవరెలా నాశనమైపోయినా, ఏ గంగలో దూకినా మీకక్కర్లేదు.

మీ ఇద్దరికీ మధ్యన ఉన్నది నిజమైన ప్రేమే అయితే, ఇంకెప్పుడు ఎక్కడా కలిసి జంటగా తిరుగుతూ కనిపించకూడదు. పెళ్ళయ్యేవరకు ఆగాలి. అలా మాటి స్తే సరి! మళ్ళీ మరోసారి మీరిద్దరూ ఇలా ప్రేమా దోమా అని వేషాలేశారో ముగ్ధని తీసుకొచ్చి మీ ఇంట్లో దిగబెట్టేస్తాను. నాతో సంబంధం తెగిపోతుంది.

నేనన్నా నా లక్ష్యమన్నా లక్ష్యం లేని వాళ్ళని నేనెందుకు లక్ష్యపెట్టాలి! మీరు నా పరువు మర్యాద ఖాతరు చెయ్యనప్పుడు, నేనెందుకు సగౌరవంగా, సామరస్యంగా సాగనంపాలి? దాని కోసం నా ఇల్లూ ఒళ్ళూ గుల్ల చేసుకోవాలి? అవసరం లేదు' అని ముగించాడు.

ఆ యువకుడు ఆలోచనలో పడ్డాడు. ఏట్లో కొట్టుకుపోతున్నట్టున్న కొత్త కాలనీ ప్రతిబింబాల వైపు చూస్తుండిపోయాడు.

ముగ్ధ ఒక చేత్తో బ్యాగు తీసుకుని, ఒక చేత్తో తండ్రి చెయ్యి పుచ్చుకుని అడుగు ముందుకేసింది. గట్టెక్కేసింది.

--: ooOoo :--

కామేశం, జగన్నాధం మార్నింగ్ వాక్ చేస్తున్నారు. కామేశం జగన్నాధంతో, 'ఏరా, ఎందుకలా దుర్వాసుడులా ధుమధుమలాడుతున్నావ్, ఆ రెండు పేజీల యాడ్ కానీ చూశావా?' అని పలకరించాడు.

'ఏ యాడూ?' అన్నాడు అయోమయంగా.

'సరేలే అది తరువాత చెప్తా గాని, ముందు ఎందుకలాగున్నావో చెప్పు' అడిగాడు.

జగన్నాధం 'నువ్వీరోజు సంచలన వార్త చదవలేదా? నా తలకాయంత అక్షరాలతో హెడ్డింగు పెట్టాడూ' అన్నాడు.

'ఏమని?'

'సహజీవనం (లివింగ్ ఇన్ రిలేషన్) నేరం కాదు – సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు' అని.

'ఓ అదా! అది తమిళనాడు కేసుకి సంబంధించినది. పెళ్లి చేసుకోకుండా, సంవత్సరాల తరబడి భార్యాభర్తల్లా మెసిలిన ఒక జంట విడిపోయారు. అలా విడిపోయినామె అతడిపై భరణం కోసం కోర్టుకెక్కింది. అంచెలంచెలుగా ఆ కేసు సుప్రీంకోర్టుకొచ్చింది. కేసు పూర్వాపరాలన్నీ పరిశీలించిన తరువాత సుప్రీంకోర్టు తన తీర్పునిచ్చింది. అదేనా?' అన్నాడు.

'అదే! ఎంత ఘోరం! ఒక స్త్రీ ఒక పురుషుడు పెళ్లి చేసుకోకుండా సహజీవనం చెయ్యడం నేరం కాదా? ఇలా సమాజానికి సంబంధించిన ప్రతి విషయాన్నీ కోర్టులకొదిలేస్తే, ఇది చట్టపరంగా నేరం కాదు, ఇలా ప్రవర్తించడం అన్యాయం కాదు! అని కోర్టులు తేల్చిపారేస్తుంటే ఎలా! అదే ఆచరణయోగ్యమని అదే ఆదర్శంగా తీసుకుని అందరూ అవలంబిస్తే, ఇక సమాజంలో నైతిక విలువలు ఎక్కడుంటాయి? ఇప్పటికే మనదేశంలో మూడవవంతు అంటే ప్రతి పదిమందికి ముగ్గురు అవినీతిపరులు తయారయ్యారు. ఇది ఇలాగే కొనసాగితే ఎక్కడికి చేరతామో! ఎక్కడికెళ్తోంది మన దేశం! మనం, మన సమాజం ఇలా కుళ్ళిపోతుంటే చూస్తూ ఊరుకోవడమేనా! మనకేం బాధ్యత లేదా?' అని ఆవేశపడ్డాడు.

కామేశం, జగన్నాధాన్ని చల్లబరుస్తూ, 'అలా ఎమోషనల్ అయిపోకురా! అసలే నీకు బిపి. నువ్వు కూడా అమాయకుడిలా పైపైన చదివి దుయ్యబడితే ఎలా? వక్రభాష్యం చెప్తే ఎలా?' అన్నాడు.

'అంటే నువ్విలా బరితెగించేవాళ్ళని సమర్ధిస్తావా?'

"నా ఉద్దేశ్యం అది కాదు. హెడ్డింగు చూసి నువ్వూ బోల్తాపడ్డావన్నమాట. నిజానికి ఆ కేసులో అసలు పాయింటు – 'ఆమె ఒక భార్యకు లభించే భరణం లాంటి హక్కులకు అర్హురాలా కాదా!' అని. 'కాదు' అని తేల్చింది కోర్టు. అలాగే, అలా 'వారిరువురూ కలిసుండడం నేరం కాదా' అని మరో పాయింటు. 'కాదు' అని. అంటే ఆ కేసులాంటి సందర్భాల్లో నేరం కాదని. అంటే వివాహానికి ముందు ఒక జంట చట్టపరంగా ఎలాంటి యోగ్యతలు కలిగివుండాలో అవన్నీ కలిగివున్నప్పటికీ, వారిరువురూ ఇష్టపడి 'వివాహం' చేసుకోకుండా 'సహజీవనం' చేసుకుందామని తీర్మానించుకున్నప్పుడు అలా లివింగ్ ఇన్ రిలేషన్‌లో ఉండడం నేరం కాదు. అయినప్పటికీ ఆ బంధం వివాహబంధం కింద పరిగణింపబడదు. ఆమెకు భార్య హోదా కలగదు. అందుచేత ఆమెకు భరణం కాని వేరే ఏ విధమైన క్లెయిం కాని చేసే హక్కు లేదు. ... అని తీర్పునిచ్చింది. అలాటి బంధం ఏర్పరచుకున్నందువల్ల స్త్రీకి ఎటువంటి రక్షణా చట్టపరంగా లేదని, ఎటొచ్చి ఏదైనా ఎక్కువ నష్టం జరిగేది స్త్రీకేనని పరోక్షంగా స్పష్టం చేసింది. అంతే కాని, ఎవరు ఎవరితో కావాలంటే వారితో ఎక్కడపడితే అక్కడ ఎలాక్కావాలంటే అలావుండటం సరైనదని న్యాయబద్ధమని చెప్పలేదు."

జగన్నాధం బాధగా, కామేశంతో "సింపుల్‌గా 'సహజీవనం' అంటే ఒక పెళ్ళికాని యువతి యువకుడు పెళ్లయిన భార్యాభర్తల్లా కలిసి వుండడం అన్నమాట! దాన్ని మన సమాజం సమర్ధిస్తోంది. శభాష్! ఇలా రోజు రోజుకీ మన విలువల వలువలు జారుతుంటే, ముందు ముందు ఇంకా ఏం చూడాల్సొస్తుందో!"

కామేశం, జగన్నాధంతో 'నువ్విలా అయినదానికీ కాని దానికి ప్రతి చిన్న విషయానికీ రియాక్టయితే కష్టం. ఏదోవొక రోజు నీ బిపి పెరిగి హార్టెటాకు రావడమో బ్రెయిన్ హెమరేజ్ అవడమో జరుగుతుంది. లేదా పిచ్చెక్కడం ఖాయం!'

కామేశం దాడి నుంచి తప్పుకుందామని జగన్నాధం 'ఇందాక నువ్వేదో యాడ్ అన్నావూ!' అంటూ గుర్తు చేశాడు.

కామేశం అందుకున్నాడు. “ఈరోజు పేపర్లో చివరి రెండు పేజీలు ‘యు అండ్ ఐ (నువ్వు-నేను)’ ఎడ్వర్టయిజ్ మెంటే! సహజీవనం కోసం ఇష్టపడే వాళ్ళ వివరాలున్నాయి. అక్కడ, పురుషులని ఆకర్షించే వయసు కొలతలతో స్త్రీలవీ, స్త్రీలను ప్రలోభపరిచే వయసు, ఆదాయం వగైరాలతో పురుషులవి, ఒక్కరివీ పేరు కానీ ఫోను నెంబరు కానీ లేవు. అన్నీ బాక్సు నెంబర్లే! తల్లీ తండ్రి అక్కాచెల్లి అన్నాతమ్ముడు ఏ పూచీపాచీ లేకుండా బరువు బాధ్యతల్లేకుండా ఎవర్నీ పట్టించుకోకుండా ఎవరితోనూ ఎటువంటి సంబంధం లేకుండా హాయిగా నువ్వూ నేనూ మాత్రమే ఒకింట్లో ఉందాం. పెళ్లి చేసుకోకుండా మనిష్టమొచ్చినట్టు మనిష్టమైనన్నాళ్ళు ఉందాం. మనకెవరు అక్కర్లేదు. ఎవరి ఖాతరు లేదు. కలిసుందాం రా! ...” అని ఎడ్వర్టయిజుమెంటు.

“ఒక్క కోలంతో మొదలయిన రోజునే నువ్వు ‘ఎటు వెళ్తోంది మన దేశం, మన సంస్కృతి! ఆకాశానికా అధఃపాతాళానికా! ఇది పురోగతా అధోగతా!’ అని చిందులేశావు. ఇప్పుడు ప్రత్యేకంగా ఒక మాట్రిమోనియల్ సైట్‌లాగా ‘యు అండ్ ఐ’ అని కొత్త సైటే తెరిచారు. మారే కాలంతో పాటు మన ఆలోచనలు మారాలి. అందరూ నీలాగా మీ అమ్మాయిలాగా ఒక పద్ధతిలోవుండరు. అయినా ఎవడిక్కావాలి నీ ముసలి ఆలోచనలు? మనల్ని మనం సమయానికి తగ్గట్టుగా మలచుకున్నామా సరి, లేకపోతే మన బతుకు దుర్భరం అయిపోతుంది. ఒకప్పుడు ఉంచుకున్నాడు అనేవాళ్ళు. ఇప్పుడు? ఏదైనా మనం చూసీ చూడనట్టు ఊరుకోవాలి. సర్దుకుపోవాలి. ...”

--: ooOoo :--

ప్రణయ్ మంచం మీద వాలి నిద్రకుపక్రమిస్తున్నాడు. ఇంతలో సెల్ మోగింది. చెవికానిస్తూ, ‘ప్రణయ్ హియర్!’ అన్నాడు.

‘హలో! ప్రణయ్‌గారు’ అని అతనికిష్టమైన కంఠస్వరం ఫోన్లో పలకరించింది.

‘వాటే సర్ ప్రయిజ్! మీరు మళ్ళీ ఫోన్ చేస్తారనుకో లేదు’ అని హుషారుగా లేచి పక్క మీద కూర్చున్నాడు.

‘ఏం చెయ్యను మరి? మీరు నా కొత్త ఫోన్ నెంబరు తెలుసుకుని ఉండరని, నేనే ఫోన్ చేశాను’

అంది.

అతడు ఆమె ఫోన్ నెంబరే కాదు, పేరు, ఫోటో, అడ్రసు, ఎక్కడ పనిచేస్తున్నది, అన్ని వివరాలు సేకరించాడన్న సంగతి, ఆమె కాల్ కోసమే ఎదురుచూస్తున్నాడన్న సంగతి చెప్పలేదు.

అలా అతి కొద్దిరోజుల్లోనే వారిలో చనువు పెరిగింది. వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, అభిప్రాయాలు వగైరా వగైరాలన్నీ వారి చర్చల్లో చోటుచేసుకోవడం మొదలయ్యాయి.

ఓ వీకెండ్‌న ఆమె ప్రణయ్‌తో “ఈరోజు ‘యు అండ్ ఐ’ యాడ్ చూశావా?” అని అడిగింది.

--: ooOoo :--

అది మహారాష్ట్రలో ఒక టూరిస్టు ప్లేసు! ఒక హోటల్ వరండాలో కామేశం రిలాక్స్‌డ్ గా కూర్చొని కాఫీ సిప్ చేస్తూ రోడ్‌పై వచ్చే పోయేవాళ్ళని చూస్తున్నాడు. అతడి దృష్టి దూరం నుంచి వస్తున్న ఒక యువజంట పై పడింది.

ఆమె టైట్ జీన్‌ప్యాంటు, దానిపైన బొడ్డు కనిపించేలా చిన్న టాప్, కళ్ళకి గాగుల్స్ పెట్టుకుని ఉంది. జుట్టు కురచగా విరబోసుకునుంది. అది ప్రేమో, వ్యామోహమో, వదిలితే ఎక్కడ పారిపోతాడో లేదా ఎవరెత్తుకెళిపోతారోనాన్న భయమో కాని, నువ్వే నా సర్వస్వం, నీతోనే నా జీవితం అన్నట్టు ఆమె గట్టిగా రెండు చేతులతో అతడి జబ్బ పట్టుకుని హొయలొలికిస్తూ అతడి భుజానికి తల తాటించి అతడితోపాటే నడుస్తోంది. మధ్యమధ్యలో సుతారంగా తన శిరోజాలని వెనక్కి నెడుతోంది. పాయింటెడ్ హైహీల్సుతో కాళ్ళల్లో కాళ్లు పడేలా వయ్యారంగా నడుస్తోంది. అతడు జీన్ ప్యాంటు, టీ షర్టులో ఉన్నాడు. ఇన్‌షర్టు చెయ్యలేదు. కాళ్ళకి ఇంపోర్టెడ్ షూస్ వేసుకున్నాడు. ఆమె ఒలకబో సే వయ్యారాలన్నీ తన కోసమేనన్న గర్వంతో, తృప్తిగా ఒక చెయ్యి ఆమె నడుంపై వేసి పొదివి పట్టుకుని హీరోలా ఫీల్ అయిపోతూ, ఆమె గారాలు పోతూ చెప్తున్న ఊసులు వింటూ ఆమెతో పాటే నడుస్తున్నాడు.

అలా ఆ జంట కామేశానికి చేరువయేసరికి, ఆమెవరో తనకి తెలిసినమ్మాయిలావుందే అనుకున్నాడు. అనుమానాస్పదంగా ఆమె వైపే చూస్తూండిపోయాడు. వారింకా చేరువలోకొచ్చారు. హోటల్‌కి పక్క స్టాల్ దగ్గర ఆగారు. ఒకే కొబ్బరిబోండాంలో రెండు స్ట్రాలు వేసుకుని నీళ్లు తాగారు. అప్పుడు ఆమె మొహం, దగ్గరనుంచి కనిపించి సందేహం తీరిపోయింది. అనుమానం లేదు. సృజనే! కాకపోతే, కట్టూ బొట్టూ అన్నీ భిన్నంగా ఉన్నాయి. ఒకప్పుడు హుందాగా, ప్రశాంతంగా ప్రవహించే నిండు గోదారిలా ఉండేది. ఇప్పుడు కొండపై నుంచి పరవళ్ళు తొక్కుతూ ఒంపులు తిరిగే సెలయేరులా పరవశంతో క్రిందకి దూకే జలపాతంలా ఉంది. కానీ ఆ పక్కనున్నది ఎవరూ? కచ్చితంగా భర్తే అయియుండాలి. కానీ తనకు తెలిసి సృజనకింకా పెళ్లి కాలేదే! అంతే! గబుక్కున లేచాడు. 'సృజనా!' అంటూ కేక వెయ్యబోయాడు. గొంతు పెగల్లేదు. స్థాణువులా ఉండిపోయాడు.

ఇద్దరికీ మధ్య గాజుగోడ అడ్డుగా నిలిచివుంది. అదే సమయానికి ఆమె ఖాళీ బోండాన్ని ప్రణయ్‌కి అందిస్తూ తలెత్తి హోటల్ వైపు చూసింది. కామేశాన్ని చూసి షాక్ అయింది! మరుక్షణంలోనే తేరుకుని గిరుక్కున తల తిప్పేసుకుంది. కామేశం తిరిగి కుర్చీలో చతికిలపడేసరికి, యువజంట మరో హోటల్ వైపు వెళ్తూ కనిపించింది. ఈసారి ఆ యువకుడు ఆమె వీపుమీదుగా జబ్బ పట్టుకుని తనవైపు లాక్కుని నడిపిస్తూ ధైర్యమిస్తున్నట్టు, కనిపించాడు కామేశానికి.

--: ooOoo :--

కామేశం సృజన కనపడిన వైనం జగన్నాథానికి చెప్పడం తన ధర్మమని అనుకున్నాడు. కానీ చెయ్యి దాటి పోయాక చెప్పి మాత్రం ఏం ప్రయోజనం! అంత క్రమశిక్షణలో పెరిగిన సృజన ఇలా ప్రవర్తించిందంటే ఎవరూ నమ్మరు! జగన్నాథం తట్టుకోగలడా? తనెలా చెప్పాలి? అని రెండు రోజులు సతమతమయ్యాడు. చివరికెలాగైతేనేం కామేశం జగన్నాథానికి చెప్పాలని ధైర్యం చేశాడు.

కామేశాన్ని చూస్తూనే జగన్నాథం కామేశాన్ని వాటేసుకుని విలవిలలాడాడు. కామేశం 'ఏమైందిరా!' అని ఆందోళన చెందాడు. సృజన సంగతి తను చెప్పక్కర్లేకుండానే జగన్నాథానికి తెలిసిపోయిందా అని ఆశ్చర్యపోయాడు! ఒకవేళ అదే జరిగివుంటే మరీ మంచిది తనకో బాధ తప్పింది అని లోలోపల అనుకున్నాడు. అప్పుడు జగన్నాథం గద్గదస్వరంతో ఒక్కొక్కటీ వివరించాడు.

"తల్లీతండ్రీ నేనే అయి కంటికి రెప్పలా పెంచాను. బుద్ధిమంతురాలనిపించుకుంది. చక్కగా చదువుకుంది. 'నా కాళ్ళ మీద నేను నిలబడతాను నాన్నా' అంది. కాదనలేకపోయాను. ఉద్యోగం రాగానే వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో చేర్పించి వచ్చాను. కొద్దిరోజుల్లోనే సృజన ఫోన్ చేసింది. 'నాన్నా హాస్టల్లో ఇంతమందిలో డిస్టర్‌బెన్స్ గా ఉంది. ఏంబాలేదు. చదువు గట్రా సాగట్లేదు. ఫ్లాటులో ఐతే నేనూ నా ఫ్రెండు ఇద్దరమే ఉంటాం. సౌకర్యంగా ఉంటుంది' అని చెప్పి ఫ్లాటుకి మారిపోయింది. తీరా ఇప్పుడు నాలుగురోజుల క్రితం ఫోన్ చేసింది. తనతోవుంటున్న ఆ ఫ్రెండు 'ప్రణయ్ అని బోయ్‌ఫ్రెండట!' నా బుఱ్ఱ తిరిగిపోయింది. అది చెప్పిన మాటలు జీర్ణించుకోటానికి నాకు చాలా సమయం పట్టింది.

చదువయి, మేజరయి, ఆర్థికంగా నిలదొక్కుకునేంత వరకే పిల్లలు పేరెంట్స్ కనుసన్నలలో, అదుపాజ్ఞలలో నడవడం అవసరంట. అందుకే నా స్ట్రిక్టు డిసిప్లిన్ పద్ధతుల్నీ అన్నీ అప్పటివరకు సహించి ఆమె ఇష్టాయిష్టాల్ని చంపుకుని ఒక ధ్యేయంతో ఓర్పుతో సహనంతో నడుచుకుందిట. ఇప్పుడు జీవితాన్ని తనిష్టమొచ్చినట్టు అనుభవిస్తుందిట. తనిష్టమొచ్చినట్టు మలుపు తిప్పుకోంటుందంట.

'అంతగా ఆ కుర్రాణ్ణే ప్రేమిస్తే, అతడితోనే నీకు పెళ్లి చే సేస్తానే నా పరువు తియ్యకే' అని బతిమాలాను.

'ప్రణయ్‌ని ప్రేమిస్తున్నానో లేదో నాకే తెలీదు. ప్రస్తుతం ఇష్టపడుతున్నాను. కొన్నాళ్ళు కలిసున్నాక ప్రేమ పుట్టినా,

పిల్లలు పుట్టినా, పెళ్ళాడ్డం దండగ! ఏ బంధానికైనా ఆధారం నమ్మకం. అదే లేనినాడు ఏ బంధమైనా ఒకటే! పెళ్లి చేసుకున్నంత మాత్రాన ప్రేమ పుడుతుందని గ్యారంటీ లేదు. పెళ్ళంటే కమిట్‌మెంటు. తెంచుకుందామన్నా అంత సులువుగా తెగే బంధం కాదది. అందుకే మనదేశంలో ఎంతోమంది పెళ్ళైన వాళ్లు విడిపోదామని మనసులోవున్నా, విడిపోలేక అదొక గుదిబండలా ఫీలవుతూ జీవితాన్ని నిస్సారంగా గడిపేస్తున్నారు. అలాంటి వాళ్ళలో నేనొకదాన్నవాలని లేదు. నన్నిలా ఉండనీ నాన్నా!' అంది.

'నిన్ను వాడెవడో ఉంచుకున్నాడంటారే!' అన్నాను వేదన భరించలేక.

'ఇతరుల దృష్టితో నాకు సంబంధం లేదు. అయినా, నేనేం దేనికీ ప్రణయ్ మీద ఆధారపడడం లేదు. అలాగే అతడూనూ. ఇందులో ఉంచుకోవడం పెంచుకోవడం అన్న ప్రసక్తే లేదు. ఉంటున్నాం. ఇష్టపడి కలిసుంటున్నాం. అంతే! ఇద్దరం హాయిగా స్వేచ్ఛగా ఎవరి అడ్డంకులు లేకుండా, ఏ బాదరబందీ లేకుండా ఉన్నాం. ఏ రోజైనా మా ఇద్దరిలో ఈ బంధం ఏ ఒక్కరికి విసుగొచ్చినా, నిస్సారమనిపించినా వెంటనే కూల్‌గా డీసెంట్‌గా విడిపోతాం. ఆ సులువు మన వివాహబంధంలో లేదు నాన్నా' అంది.

'ఇద్దరు కలిసుండడాన్కి పెళ్లి అనే ఫార్స్ ఎందుకు? దానికోసం లక్షల ఖర్చెందుకు? ఆర్భాటం ఎందుకు? వందలమంది విట్‌నెస్‌లెందుకు?' అని ప్రశ్నించింది.

'నా కూతురు మాట్లాడుతున్న మాటలేనా!' అని నమ్మలేకపోయాను. ఆవేశంగా 'నిజమే! మన సంస్కృతిలో పెళ్ళంటే రెండు తనువుల్ని కలపడానికి జరిగే తంతు కాదు. రెండు కుటుంబాల్నీ, సంప్రదాయాల్నీ, వాహినుల్నీ కలిపే పవిత్రబంధం. అలాక్కాకుండా రెండు జంతువులకిచ్చే లైసెన్సే అయితే మాత్రం, అది ఫార్సే! ప్రపంచం అంతా మన వివాహవ్యవస్థనీ కుటుంబవ్యవస్థనీ హర్షిస్తుంటే, మనం మాత్రం దాని విలువల్ని గ్రహించలేక కాలదన్నుతున్నాం. నేల రాస్తున్నాం.' అన్నాను. సృజన తేలిగ్గా కొట్టిపారేస్తూ అతి సర్వత్ర వర్జయేత్ అన్నారు అతిగా ఆలోచించి ఆరోగ్యం పాడుచేసుకుంటున్నావు. అవన్నీ నీ కాలం నాటి మాటలు. మా కాలంలోకి రా! మా కళ్ళతో చూడు. మార్పుని ఆస్వాదిస్తావు...' అంది.

'మా కళ్ళతో చూడు' అనలేకపోయాను నేను."

--: oo (O) oo :--

ప్రేరణ :

నిజానికి ఈ కథ ఒక లాయర్ ఫ్రెండ్ సలహా మీద రాసినది. "మనదేశంలో ఇప్పటికీ చాలామందికి, సుప్రీంకోర్టు 'లివింగ్ ఇన్ రిలేషన్' మీద ఇచ్చిన తీర్పు మీద స్పష్టత లేదు. ఆ విషయం అందరికీ అర్థమయేలా ఒక కథ రాయండి." అన్నారు ఆవిడ. అలా ఈ కథ రాయడం జరిగింది. కథ చదివి సంతృప్తిగా తలాడించారు ఆ హైకోర్టు ఎడ్వకేట్. వెంటనే, ఆంధ్రజ్యోతి 'నవ్య' కథల పోటీకి పంపడం జరిగింది. ఆ పోటీలో సాధారణ ప్రచురణకి స్వీకరించబడి 29/08/2012 'నవ్య' వారపత్రికలో ప్రచురించబడింది.

అలా ప్రేరణ సుప్రీంకోర్టు తీర్పుదయితే ప్రోత్సాహం నా ఫ్రెండ్‌దయింది.

❖❖❖❖❖

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

# MOST SECURE SAFE DEPOSIT BOXES

OWNED & OPERATED BY INDUSTRY EXPERTS

Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



PH: 02 8326 7907

aravaults.com.au

❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ



WESTMEAD
DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT from AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

**Price as at 28/6/2018 until sold.*